**ABDUL KALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES**
Vepalagadda(V),Sujathanagar (M) ,Bhadradri Kothagudem Dist.,Telangana-507120
(Approved by AICTE,New Delhi&Affiliated to JNTUH,Hyderabad.ISO 9001:2015 Certified Institutions)
EAPCET/ECET/ICET/PGECET/DIPLOMA Counseling Code: AKIT

**WANTED FACULTY**

Applications are invited for the following faculty positions. Candidates should verify their suitability before applying to the position and upload their resume and other particulars at Email. akits.org@gmail.com

Last date is on or before 30.11.2024 Candidates should have original certificates, original PAN and Aadhar cards with them at the time of joining and immediate joining is preferred. For details see **https://akits.ac.in**

Principal /Professors / Associate / Assistant Professors in **CSE**, EEE,MECH,MING,CIVIL,ECE,MBA,Mathematics, English,Chemistry,Physics.

AICTE pay scales will be implemented, with higher start for meritorious candidates.

➤ More details contact: 9133397892, 8639164084, 9704545494

Sd/-
Secretary

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 30, నవంబర్ 2024 | 8 పేజీలు



## కొత్తగూడెంలో
# దీక్షా దివస్ గ్రాండ్ సక్సెస్

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దీక్షా దివస్ సందర్భంగా నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.తెలంగాణ రాష్ట్ర సాధనకు మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009నవంబర్ 29వతేదీన ఆమరణ దీక్షకు దిగిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా ఇదే రోజున దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు .కొత్తగూడెంలో పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ సభను విజయవంతం చేసేందుకు గాను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంఛార్జిగా నియమించారు.

2వ పేజీలో...



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో
# ఘనంగా "దీక్షా దివస్ వేడుకలు

### పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన నిర్వహణ

### కేసీఆర్ చేసిన పోరాటాన్ని పార్టీ శ్రేణులకు వివరించిన అతిథులు



ఖమ్మం బ్యూరో, సూర్య న్యూస్: బీ అర్ ఎస్ దీక్షా దివస్ వేడుకలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులు, మండల నాయకులు మ కార్యకర్తలతో తో కలిసి కార్యక్రమ ఇంచార్జ్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, అనుగుల రాకేష్ రెడ్డి, కూరాకుల నాగభూషణం, ఆర్.జె.సి కృష్ణ, బెల్లం వేణుగోపాల్ తదితరులు ఎన్టీఆర్ సర్కిల్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలాభిషేకం చేయటం జరిగింది.

2వ పేజీలో...

# కేసీఆర్ కారణజన్ముడు : ఎంపీ రవిచంద్ర

- ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదు
- కాంగ్రెస్ పాలనలో బంగారు తెలంగాణ సంక్షోభంలో కూరుకుపోయింది
- జాతీయ పార్టీలకు ప్రజలు ఓట్లేసే పరిస్థితి కనిపించడం లేదు
- హైదరాబాద్ నగరాన్ని,ఐటీని కేటీఆర్ గొప్పగా అభివృద్ధి చేశారు
- వైద్య రంగాన్ని హరీష్ రావు ప్రజలకు మరింత చేరువ చేశారు
- కేసీఆర్ ఉద్యమాన్ని చేపట్టకుంటే తెలంగాణ ఏర్పడేది కాదు
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం తథ్యం
- తెలంగాణ ఉద్యమ చరిత్రను నేటి తరానికి వివరించేందుకే "దీక్షా దివస్"





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో అమలుకాని 432 హామీలివ్వడంతో ప్రజలు మోసపోయి మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వాన్ని, కేసీఆర్ సుపరిపాలనను పోల్చుకుంటూ ప్రజలిప్పుడు బాధపడుతున్నారన్నారు. "దీక్షాదివస్"సందర్భంగా ఇంఛార్జిగా నియమితులైన ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో జరిగిన సభలో ఉత్తేజిత ప్రసంగం చేశారు.ఈ సభకు సుమారు 5వేల మంది హాజరయ్యారు,ఈ సభలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని నిశితంగా దుయ్యబట్టారు.

2లో

# సమరశీలికి అరుణాంజలి

- కడపటి వీడ్కోలుకు కదిలొచ్చిన జనం
- అశ్రునయనాల మధ్య పోటు ప్రసాద్ అంతిమ యాత్ర
- అమర్ హై నినాదాల మధ్య మమత వైద్య కళాశాలకు పార్థివ దేహం






ఖమ్మం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)- కడ వరకు కమ్యూనిస్టుగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చి కమ్యూనిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ఆశలు రేపిన సమరసేనాని పోటు ప్రసాద్ కు ఘనంగా నివాళులర్పించారు. ఆయనకు కడపటి వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కమ్యూనిస్టు శ్రేణులు, వామపక్ష అభిమానులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు కదిలొచ్చారు. అమర్ హై పోటు ప్రసాద్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. పోటు ప్రసాద్ తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేసుకుంటూ కళ్లు చెమరుస్తుంటే అరుణ పతాకం చేబూని అడుగులేశారు. బుధవారం మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ నుంచి ప్రారంభమైంది.

2లో

# కొత్తగూడెంలో దీక్షా దివస్ గ్రాండ్ సక్సెస్








మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేసి విజయవంతం చేశారు.ఎంపీ రవిచంద్ర నాయకత్వాన పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన , మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్,మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన దిండిగాల రాజేందర్, రామకృష్ణ తదితర ప్రముఖుల సహకారంతో శుక్రవారం దీక్షాదివస్ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.ఈ సభకు సుమారు 5వేల మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు.సభలో ఉద్యమకారులు తమ అనుభవాలను వివరించారు, వారిని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.దీక్షాదివస్ సందర్భంగా కొత్తగూడెం పట్టణం గులాబీ రంగు అలుముకుంది, ఫ్లెక్సీలు, జెండాలు, తోరణాలతో అలంకరించారు,"జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి","జోహార్లు జోహార్లు అమరవీరులకు జోహార్లు"అనే నినాదాలతో కొత్తగూడెం హోరెత్తింది.సభ ప్రారంభానికి ముందు ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు వనమా,రేగా,మెచ్చా, హరిప్రియ తదితర ప్రముఖులు తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేశారు, జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.పట్టణంలోని ప్రగతి మైదానం నుంచి సభా ప్రాంగణం తెలంగాణ భవన్ వరకు ద్విచక్ర వాహనాలు,కార్లతో భారీ ర్యాలీ జరిగింది.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా "దీక్షా దివస్ వేడుకలు





మొదటి పేజీ తరువాయి

అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు . ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం




బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కెసిఆర్ భారీ చిత్రపటానికి, పూలభిషేకం, పాలాభిషేకం నిర్వహించారు.

**ఫోటో ఎగ్జిబిషన్ :** జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటుచేసిన నాటి ఉద్యమ స్ఫూర్తిని ప్రస్ఫుటించే ఫోటో ఎగ్జిబిషన్ ని ప్రారంభించి, ఉద్యమ కాలంనాటి ఫోటోలను తిలకించారు. తదనంతరం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు ఖమ్మం జిల్లా ఐదు నియోజకవర్గాల నుండి గులాబీ శ్రేణులు వేలాదిగా హాజరు కావడం జరిగింది. సభను ఉద్దేశించి ప్రసంగించిన అతిథులు తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని పార్టీ కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఉద్యమస్ఫూర్తితో జిల్లాలోని పార్టీ శ్రేణులు పనిచేయాలని ఉద్భవించడం జరిగింది. రాబోయే కాలంలో మళ్లీ బి ఆర్ ఎస్ దే అధికారం అని వక్తలు ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.జె.సి కృష్ణ, మరికంటి ధనలక్ష్మి, బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, వీరు నాయక్, బి రెడ్డి, ఎండి ఖమర్, తాజుద్దీన్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, బచ్చు విజయ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పుల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, నెల్లూరి అచ్యుతరావు, ఆసిఫ్ అహ్మద్, బూరాన్, నాగుల్ మీరా, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేసీఆర్ కారణజన్ముడు – ఎంపీ రవిచంద్ర

మొదటి పేజీ తరువాయి



కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల 69 ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు .కె సి ఆర్ ఉద్యమాన్ని చేపట్టకుంటే తెలంగాణ ఏర్పాటు జరిగి ఉండేది కాదన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కారణజన్ముడు అని,తాను సాధించి పెట్టిన తెలంగాణకు పదేళ్లు సారథ్యం వహించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.రాష్ట్రాన్ని కేసీఆర్ బంగారుమయంగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ సుపరిపాలనను రేవంత్ రెడ్డి ఏడాది ప్రభుత్వాన్ని చూసిన ప్రజలు ఇక భవిష్యత్తులో జాతీయ పార్టీలకు ఓట్లేసే పరిస్థితి కనిపించడం లేదని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ నగరాన్ని,ఐటీ రంగాన్ని కేటీఆర్ గొప్పగా అభివృద్ధి చేశారని, వైద్యారోగ్య రంగాన్ని హరీష్ రావు మరింత మెరుగుపర్చారన్నారు . వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగడమే కాక, మహిళా, బీసీ రిజర్వేషన్లు కూడా అమలు కానున్నాయని, మన అక్కాచెల్లెళ్లు 51మంది ఎమ్మెల్యేలవుతారన్నారు. రానున్న అన్ని ఎన్నికలలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరావు ,హరిప్రియ ,రేగా కాంతారావు ,మెచ్చా నాగేశ్వరావు ,టిబిజికె ఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ,మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి,మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ దిండిగల రాజేందర్ ,తెలంగాణా మలిదశ ఉద్యమకారులు ,ముఖ్యనాయకులు ,కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు .

# సమరశీలికి అరుణాంజలి

మొదటి పేజీ తరువాయి




ప్రజల సందర్శనార్థం పార్థివ దేహన్ని పార్టీ కార్యాలయానికి తరలించిన నేతలు సంతాప సభ అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. పోటు ప్రసాద్ 64 సంవత్సరాల వయస్సుకు సంకేతంగా 64 అరుణపతాకాలను చేబూనిన యువ దళం ముందు నడవగా ఆ తర్వాత డప్పు దళం, పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు ర్యాలీగా కదిలారు. బైపాస్ రోడ్డు, ఆర్టివో కార్యాలయం, గట్టయ్య సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటి హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా ర్యాలీ మమత మెడికల్ కళాశాలకు చేరుకుంది. దారి పొడవునా జనం ప్రసాద్కు నివాళులర్పించారు. సమకాలిన రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటి ఖమ్మంజిల్లా రాజకీయాలలోనూ ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ యవనిక పైన తనదైన ముద్రవేసిన పోటు ప్రసాద్ కు ఘనమైన వీడ్కోలు లభించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ నేత మరణానికి జనం ఇంతగా స్పందించలేదంటే అతిశయోక్తి కాదు. విద్యార్థి ఉద్యమం నుంచి ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆయన బంధం, త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన కుటుంబం వెరసి ప్రసాద్ను ఉద్యమ పదంలో ఒక వేగుచుక్కలా నిలిపింది. బరువెక్కిన హృదయాలు అమర్ హై నినాదాలతో ముందుకు సాగాయి. ప్రసాద్ కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆయన పార్థివ దేహన్ని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు. మమత వైద్య విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యుల నుంచి అశ్రునయనాల మధ్య స్వాధీనపర్చుకున్నారు. మమత సంస్థలకు అంకురార్పణ చేసిన వారిలో పోటు ప్రసాద్ ఒకరని పోటు ప్రసాద్, పువ్వాడ ఉదయ్ కుమార్ బంధాన్ని జయశ్రీ గుర్తు చేసుకున్నారు. ఉదయ్, ప్రసాద్ అనుబంధాలకు గుర్తుగా ఉదయ్ చిత్ర పటం సాక్షిగా ప్రసాద్ పార్థివ దేహన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కొరకు అప్పగించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్ కు అత్యంత ఆప్తులుగా ఉన్న దండి సురేష్, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, గోవిందరావు, పలువురు యువ నేతలు ఆయన పార్థివ దేహాన్ని మోశారు. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ అగ్రభాగాన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు, కుమారుడు సాత్విక్, తల్లి సక్కుబాయి, సతీమణి నిర్మల, సోదరి, సోదరులు పాల్గొన్నారు.

# పోటు ప్రసాద్‌కు నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కు సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిబద్ధగల నేతను ఖమ్మం ప్రజలు కోల్పోయారని పోటు ప్రసాద్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు.

# ఉద్యమ స్మృతులను మిగిల్చిన పోటు ప్రసాదన్న

### మూడు దశాబ్దాలుగా ప్రజలకోసం కలిసి పని చేశాం

### పోటు ప్రసాద్ మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు

### సంతాపసభలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఎన్నో ప్రజా, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజానాయకుడిగా మరింత ఎదుగుతున్న తరుణంలో పోటు ప్రసాద్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మూడు దశాబ్ధాలపాటు క్రియాశీలక రాజాకీయాల్లో కలిసి పనిచేసి ఆకస్మికంగా మృతిచెందిన పోటు ప్రసాద్ ఉద్యమ స్మృతుల్ని మిగిల్చారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర ప్రారంభానికి ముందు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్' భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాపసభలో అయన మాట్లాడారు. పార్టీ, ప్రజాసంఘాల బలోపేతంకోసం అనునిత్యం పరితపించేవాడని, పార్టీని నమ్ముకునే ప్రజాసేవకు అంకితమైన కార్యకర్తలకు ప్రసాద్ భరోసా అని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించే గొప్ప నాయకుడు ప్రసాద్ అని కొనియాడారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాడే మోసి ప్రసాదుతో ఉన్న అనుబంధాన్ని చాటారు. అయన లేని లోటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులను కోరారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ చే ఆశ్రమ పాఠశాలలో ఆట వస్తువుల పంపిణీ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ వారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ రేపాల మదన్ మోహన్ అధ్యక్షతన పాల్వంచలో గల ఆశ్రమ పాఠశాలకు ఆట వస్తువులు శుక్రవారం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సీనియర్ లయన్ సభ్యులు ఏడవల్లి కృష్ణ పాల్గొన్నారు. అనంతరం మదన్ మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు పోట్రు సతీష్, క్లబ్ కార్యదర్శి మాడిశెట్టి రాజమనోహర్,గ్లోబల్ సర్వీస్ కన్వీనర్ ఆరుద్ర సత్యనారాయణ , క్లబ్ సభ్యులు కత్తి శ్రీనివాస్, దస్తగిరి,జవహర్ రెడ్డి, హెడ్మాస్టర్ పఠౌద్రు, స్కూలు ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ నిర్ణయం పట్ల హర్షం

### ప్రముఖ విద్యావేత్త ఎల్లయ్య రెడ్డి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పదవ తరగతి పరీక్షా విధానములో పఠౌంటర్నల్ మార్కుల విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి రద్దు చేయడం పట్ల స్థానిక ప్రముఖ విద్యావేత్త, యస్.వి ట్యూటోరియల్స్ కరస్పాండెంట్ పి. ఎల్లయ్య రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రతిభ కలిగినటువంటి విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విధానం వలన విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ఆయన భావించారు. ఇందుకుగాను పఠౌద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# పూనెం రమేష్‌ని కోర్టులో హాజరు పరచాలి : ఆవునూరి మధు



ఇల్లందులో న్యూడెమోక్రసీ నిరసన ప్రదర్శన

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -**పూనెం రమేష్ ను కోర్టులో హాజరు పరచాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యూడ్ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి దళ కమాండర్ అయిన పూనం రమేష్ ను భేషరతుగా కోర్టుకు హాజరు పరచాలని కోరుతూ శుక్రవారం న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లందులో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. గోవిందు సెంటర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన మెయిన్ బజార్ మీదుగా కొత్త బస్టాండ్,బుగ్గ వాగు వంతెన, ఆమ్ బజార్, జగదాంబ సెంటర్నుండి పాత బస్టాండ్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య,బండారి ఐలయ్య, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ లు మాట్లాడారు. గురువారం సాయంత్రం ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పూనెం రమేష్‌ను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారని ఇప్పటి వరకు రమేష్ ఆచూకీని పోలీసులు ప్రకటించక పోవడంతో కుటుంబ సభ్యులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. పోలీసులు అనుసరిస్తున్న వైఖరి రమేష్‌కు ప్రమాదాన్ని తలపెట్టేందుకు పూనుకుంటారని అనుమానించాల్సి వస్తుందన్నారు.ఇది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని విమర్శించారు. పూనెం రమేష్ దశాబ్దాలుగా ఆదివాసి,పేద ప్రజల పక్షాన పోడు భూముల రక్షణకై పోరాడటమే కాక వారికి అండగా ఉద్యమించడమే నేరమా? అని ప్రశ్నించారు. ప్రజల కోసం అను నిత్యం పోరాడుతున్న రమేష్ ను ఎలాంటి చిత్రహింసలకు గురి చేయకుండా,ప్రాణహాని తలపెట్టకుండా,తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రమేష్‌ని కోర్టులో హాజరు పరిచే వరకు జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,కొక్కు సారంగపాణి,గౌని నాగేశ్వరరావు, ఎం.యాకన్న,గుగులోతు సక్రు, వై.ప్రకాష్, జానకి, డి.ప్రసాద్, కుంజ కృష్ణ, పొడుగు నరసింహారావు, ఎట్టి నరసింహారావు,సూర్ణ పాక నాగేశ్వరరావు,హెచ్.లింగ్య, భూక్య హర్జ్య, మోకాళ్ళ రమేష్, పూనెం రంగన్న, చింత ఉదయ్, వాంకుడోత్ సరోజన, కల్తీ సుభద్ర, కల్తీ కోటమ్మ, చింత రజిత, జోగ కాంతారావు,చింత నరసింహారావు, గొగ్గల రాజు, వాంకుడోత్ మోతిలాల్, అటికం శేఖర్, పూనం కోటన్న, జరుపుల కిషన్, భూక్య మాంగ్య, కల్తి సీతారాములు, బొగ్గారపు వెంకన్న, మోకాళ్ళ కృష్ణ, తొగర సామేలు,శంకర్,మాలు, ఎనగంటి రమేష్, బి.వీరన్న, చంద్రకళ, రామిశెట్టి నరసింహారావు, జి.సదయ్య, మండల వెంకన్న,గొగ్గల రామచంద్రు,ఇరుప పగడయ్య,విజయ్, పందిర్లపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందు మహాసంఘ్ సభను విజయవంతం చేయండి

### విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామెలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** నేడు చంద్రుగొండలో నిర్వహించే విశ్వ హిందూ మహాసంఘ్ గిరిజన పూజారులు సభను విజయవంతం చేయాలని విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామెలు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రము ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న శివభక్తులు, గిరిజన పూజారుల, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదీన చంద్రుగొండ లోని లక్ష్యా గార్డెన్ లో మధ్యాహ్నం మహా సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ కోఆర్డినేటర్ శాంతి ముఖేష్ నాథ్, మహారాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ ఠాకూర్, బిజేపి ఉత్తర భారతదేశం ఉపాధ్యక్షులు వీరేందర్ దీర్దాస్ శర్మజీ, రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు నితీష్ చౌదరీ, తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు వైభవ సూర్య, జాతీయ ప్రధాన కార్యదర్శి కుశాల్ పలివాలి, కర్ణాటక మహామంత్రి మహావీర్ కొరవిజీ, పాల్గొననున్నారు. అలాగే నాలుగు జిల్లాలకు చెందిన గిరిజన పూజారులు తదితరులు పాల్గొన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రేనోవేషన్ చేసిన పనులను ప్రారంభించిన జియం





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లిలోని హైటెక్ కాలనీలో రేనోవేషన్ చేసిన చిల్డ్రన్స్ పార్క్, సిఇఆర్ క్లబ్, షటిల్ కోర్ట్‌లను ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ఫ్యామిలీ డే వేడుకల సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అదే విధంగా ఉద్యోగుల సంక్షేమానికి అంతే ప్రాధాన్యత ఇస్తుందని, ఇటువంటి వేడుకలు నిర్వహించడం వలన ఉద్యోగులకు, యాజమాన్యం మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని ఎటువంటి భిన్న అభిప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపై వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తోడ్పడతాయని తెలిపారు. అనంతరం ఫ్యామిలీ డే సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన ఉద్యోగుల కుటుంబాల మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈనెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న జిఎం జాన్ ఆనంద్ ను సి. ఇ. ఆర్ క్లబ్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శివశంకర్,గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, సిఇ ఆర్ క్లబ్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించండి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయ ఎంఎల్ సి ఎన్నికలలో ప్రాథమిక పాఠశాలలోని ఎస్‌జిటిలకు కూడా ఓటు హక్కును కల్పించాలని పలువురు ఉపాధ్యాయులు శుక్రవారం ప్రభుత్వాన్న డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులతో, సమానమైన అర్హతలు కలిగి ,ఉన్న ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకపోవడం వలన, ప్రాథమిక పాఠశాలల సమస్యలు. మండలిలో చర్చించే అవకాశం లేకుండాపోయిందన్నారు. క్రింద స్థాయి లో విద్య ప్రమాణాలు, విద్య బోధన నాణ్యమైన విద్య పిల్లలకు అందిస్తున్న, ప్రాథమిక పాఠశాలల సమస్యలు కనీసం చర్చకు తీసుకోరాలేకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ విధానం లేకపోవడం వల్లన్నే ప్రాథమికొన్నత పాఠశాలలు కనుమరుగయినాయి కాబట్టి వచ్చే మండలి ఎన్నికలలో ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఓటు హక్కును ప్రాథమిక పాఠశాలల ఎస్‌జిటిలకు కల్పించాలని టేకులపల్లి మండల టిటి ఎఫ్ నాయకులు బి పుల్సింగ్ ప్రభుత్వాన్ని కోరారు.

# దీక్ష దివస్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు ఉద్యమ నేతలు





## కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష వల్లే తెలంగాణ వచ్చింది

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జేఏసీ

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యమం నేతలు మాట్లాడుతూ కేసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29 న కేసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష దిగటం జరిగిందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను అడ్డుకొని బలవంతంగా అరెస్టు చేసి ఖమ్మం సబ్ జైలుకు తరలించడం జరిగిందన్నారు. అయినా కూడా కెసిఆర్ పట్టు వీడని విక్రమార్కుడిలా జైలులోనే నిరాహారదీక్షకు దిగటం జరిగిందన్నారు. ఆనాడు కేసిఆర్ చూపించిన స్ఫూర్తే నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో కీలక మలుపు తిప్పిందన్నారు. ఆనాటి స్ఫూర్తి నేడు ప్రతి ఒక్కరిలో రావాలని. మనం అనుకున్న లక్ష్యం సాధించడం కోసం ఇలాంటి దీక్ష దివస్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, నాయకులు మేడా మోహన్ రావు, నరుకుళ్ళ సత్యనారాయణ, సూర వెంకటేశ్వర్లు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసి) మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే జాఫర్ సహాయక కార్యదర్శి వేముల హరీష్, రామిశెట్టి సైదయ్య, శ్రావణ్, గుగులోతు రమేష్, పోట్రు వెంకటేశ్వర్లు, జల్లెల రాము, శ్రీరాం రమేష్, చల్లపల్లి రాజా, అంచ కృష్ణ, ముస్తఫా, బిఆర్ఎస్ నాయకులు కేలోత్ శ్రీనివాస్ నాయక్, రమేష్ , బాబురావు, గఫార్, కళ్లెం వెంకటేశ్వర్లు, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే సత్యనారాయణపురంలో ఉర్సేషరీఫ్ మహోత్సవం



**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** ఉర్సేషరీఫ్ 22వ ఉరుసు మహోత్సవం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణ పురం అడవిలో కొలువైన హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్హ దర్గా షరీఫ్ దర్గా షరీఫ్ అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభం కానుంది. 1976 నుండి కొనసాగుతున్న ఈ ఉరుసు మహోత్సవానికి తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ ,యూపీ, మధ్యప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివస్తారు.నేడు 30న చాదర్ తో పాటు సంధల్ డిసెంబర్ ఒకటిన జలుస్ నిర్వహించబడుతుంది ఈ జలుసులో కనీ విని ఎరుగని రీతిలో అట్టహాసంగా ఒళ్ళు గుగురుపాటు కలిగించే విధంగా వివిధ రకాల ఆచారాల కళా సంస్కృతుల ప్రదర్శన లతొ పాటు గుర్రపు బగ్గీలు, ఓన్ టే లు,ఏనుగు అంబారీ లతో చూడటానికి రెండు కన్నులు సరిపోనంతగా డప్పులతో, తాళాలతో ,సన్నాయిలతో మేళ తాళాల మధ్య రకరకాల ఆచార వ్యవహారాలు కలిగిన నృత్యాలతో ఇల్లందు పురవీధుల గుండా కన్నుల పండుగగా సందడి సందడిగా ఊరేగిం పు నిర్వహించబడుతుంది. ఈ ఉరుసు ప్రారంభ మహోత్సవానికి గోడ ప్రతుల ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆవిష్కరించారు. వే లా ధిగా భక్తులు ఉరుసు మహోత్సవానికి తరలి రావాలని నిర్వాహకులు కోరారు.





# రెడ్డిపాలెం ఉరచెరువును రోటరీ నిధులతో అభివృద్ధి చేస్తాం

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి



**బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని ఉరచెరువును రూ 30 లక్షల రోటరీ నిధులతో అభివృద్ధి చేయాలని తెలుగు రాష్ట్రాల రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిపాలెం ఉరచెరువును రోటరీ నిధులతో అభివృద్ధి పరిచేందుకు వివిధ రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్బుల నుండి ,రోటరీ ఫౌండేషన్ నుండి నిధులు సమకూర్చుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న చెరువుకు మూడు వైపులా కట్టను పెంచి ప్రస్తుతం సాగు చేసుకుంటున్న రైతులకు ఆయకట్టు పెంచడం, మినీ ట్యాంక్ బండ్‌ను తలపిస్తూ సుందరీ కరణ చేయడం ద్వారా "ఊరచెరువు"ను అభివృద్ధి పరుచదలచుకున్నామన్నారు. అభివృద్ధి పనులకు అంతరాయం కలగకుండా ప్రభుత్వ సహకారం అందించాలని, రోటరీ ఫౌండేషన్ నుండి నిధులు సిద్ధంగా ఉన్నందున చెరువు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలు ఆదేశాల మేరకు "ఊరచెరువు"ను మినీ ట్యాంక్ బండ్ మాదిరిగా గ్రీనరీ, లైటింగ్, వాకింగ్ ట్రాక్ మరియూ యువత ఆహ్లాదకరంగా విహరించడానికి పెడల్ బోటింగ్ తదితర హంగులతో సుందరీకరణ చేయనున్నట్లు తెలియచేశారు. జిల్లా కలెక్టర్ ను కలసి ఆహ్వానించిన వారిలో మాజీ గవర్నర్ జామున్లముడి అబ్రహం, రోటరీ క్లబ్ రివర్ సైడ్ భద్రాచలం అధ్యక్షులు డాక్టర్ మడిపెద్ది రమేష్ బాబు, కోశాధికారి ధనశెట్టి రాఘవయ్యలు, పాల్గొన్నారు.

## కోయగూడెం అశ్రమ పాఠశాలలో ఫ్రైడే డ్రై డే

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ పాఠశాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ సింగ్ తెలిపారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అమర్ సింగ్, ఉపాధ్యాయులు తారాబాయి, రమాదేవి, హాము, ఈ పీ రాజు, బాలరాజు, సైదులు, మోతిలాల్, రవికుమార్, మంగమ్మ, జానకి, రాంబాబు, కిషోర్ సింగ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, డిప్యూటీ వార్డెన్ నాగేశ్వరావు, బద్రు, సామ్య, వర్కర్లు విజయ, శాంతి, వెంకట్ రామ్, నాగులు, ధనమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మండలస్థాయి గణిత టేలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన షేక్.నాసియా : జిల్లా స్థాయికి ఎంపిక..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర గణిత పోరం మండల స్థాయి టాలెంట్ టెస్టులు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లీష్ మీడియం కు గాను ప్రథమ స్థానంలో దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని షేక్ నాసియా 30 మార్కులకు గాను 27 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. పి ధనలక్ష్మి 16 మార్కులు సాధించి ద్వితీయ స్థానం లో నిలిచింది. ఈ దిశలోనే తెలుగు మీడియంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి బి యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులను అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ గణిత టాలెంట్ టెస్ట్ లో మండల వ్యాప్తంగా ఎన్నడూ లేనటువంటి మార్కులను సాధించి కన్న తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినటువంటి షేక్ నాసియా, పి ధనలక్ష్మి లను అభినందనలు తెలిపారు. మండల స్థాయిలో అత్యధిక ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు జిల్లాస్థాయి టాలెంట్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన షేక్ నాసియాను మండల విద్యాధికారిణి కేసరి లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉద్యమకారుల త్యాగం మరువలేనిది

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రేగా కాంతారావు,

### ఉద్యమకారులకు ఘన సన్మానం








**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఉద్యమకారుల త్యాగం వారి కృషి మరువలేనిదని రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శుక్రవారం కొత్తగూడెం బిఆర్ఎస్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమంలో తెలంగాణ స్వరాష్ట్ర కోసం పోరాడిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగం కృషి మరువలేనిదన్నారు. కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగిన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కెసిఆర్ ను కడుపున పెట్టుకొని కాపాడుకున్నారన్నారు. కెసిఆర్ ను అరెస్టు చేసి ఖమ్మంకు తీసుకొచ్చిన తరుణంలో ఖమ్మం జిల్లాలో కనీవిని ఎరుగని రీతిలో ఉద్యమం చేపట్టి అప్పటి ప్రభుత్వానికి చుక్కలు చూపించారన్నారు. కెసిఆర్ ఏ పిలుపునిచ్చిన ఉద్యమకారులు అగ్రభాగాన నిలిచి ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు. వారి కృషి వల్లే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని. అలాంటి ఉద్యమకారులను సన్మానించుకోవడం తనకు తృప్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన ఉద్యమకారులు లింగయ్య, జాఫర్, హరీష్, శ్రావణ్, కృష్ణ, రమేష్ , రమేష్ నాయక్, చల్లపల్లి రాజా, రాము, పోట్రు వెంకటేశ్వర్లు, ముస్తఫా, లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీత, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, జిల్లా యువజన నాయకులు అనుదీప్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట లాభదాయాకం : యం.వి.మధుసూదన్

**జిల్లా ఉద్యన, పట్టు పరిశ్రమలశాఖ అదికారి**





**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్29):** మండల పరిధిలో పలు పామాయిలు తోటలను జిల్లా ఉద్యన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి యం.వి.మధుసూదన్ పరిశీలించారు .శుక్రవారం నియోజకవర్గం పరిధిలో కల్లూరు మండలంలో కోర్లగూడెం, పేరువంచ, పెనుబల్లి మండలంలో కారాయిగూడెం , మండాల పాడు గ్రామాలలో పామాయిలు, మిరప తోటల లో డ్రిప్ పరికరాలు అమూర్చుకున్న ఫీల్డ్ లను, పామాయిలు మొక్కలు తోటలనుపరిశీలించి రైతులకు పలు చూచనలు తెలిపారు. రైతులకు మొక్కల పోషణ విధానంగురించి రైతులకు పలు చూచనలు వివరించి లాభందయాకమైన విష్యాలు పైన అవగహన కలిపించారు. వ్యవసాయం రంగంలో ఆయిల్ పామ్ పంట సాగు ఏంతో లాభదాయాకం పంట పూర్తిగా దిగుబడి దశకు వస్తే సంవత్సరానికి ఒక ఎకరాకు లక్ష వరకు ఆదాయం వస్తుంది అని రైతు ఆర్థిక పరిపుష్టి పొందే అవకాశం ఎక్కువ గా వుంది అని చెప్పారు పంటను సాగుచేసే రైతులు ఎప్పటికి అప్పుడు అధికారులు చూచనలు సలహాలు తీసుకోని పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు రైతులకు పూర్తి స్థాయి లో అధికారులు అందుబాటులో ఉంటాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో పామాయిలు విస్తరణ అధికారిణి టి. నాగలక్ష్మి, డ్రిప్ ఇరిగేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, రైతులు చింతనిప్పు సత్యనారాయణ, చిత్తూలూరి శ్రీకాంత్, అనుమోలు మురళి, బోలె ముత్తయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి పువ్వాడ..




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :** సిపిఐ పార్టీ ఆఫీస్ నందు పోటు ప్రసాద్ సంతాప సభలో కంటతడి పెట్టుకుని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారి మరణం నాకు ఎంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురించేసిందని మా కుటుంబంలో మనిషిని కోల్పోయామని వారి మరణం లోటని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

# ప్రభుత్వ బి.సి బాలుర కళాశాల వసతి గృహంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహము పాలేరు,( ఖమ్మం )నందు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పై అవగాహన కార్యక్రమం స్వర్ణలత ఏ.ఎం.వి.ఐ ఖమ్మం సిబ్బంది రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. రోజు రోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు వలన ఎంతోమంది మరణిస్తున్నారని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు . వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం.నాగేశ్వర రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మండల, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంటున్నదని, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను డిసెంబర్ 1నుంచి 9 వరకు జరిగే విజయోత్సవాలను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించే విధంగా మండల కేంద్రంలో గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించుకుంటూ విజయోత్సవాలని ప్రజాపాలనని ప్రజలకు చేరువయ్యే విధంగా విజయోత్సవాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రేపు జరగబోయే స్థానిక సంస్థల(పంచాయితీ), జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకోసం బూత్ స్థాయి నుండి కార్యకర్తలను సన్నద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు.నేడు జరగబోయే రైతు విజయోత్సవ రైతు పండగను మహబూబ్ నగర్ సభకు భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు రైతు సంఘం నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణప్రసాద్, దగ్గుల రఘుపతిరెడ్డి, యర్రం భాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,భూక్యా బాలాజి నాయక్, సూరంశెట్టి కిషోర్, గాలి దుర్గారావు,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,కొమ్మినేని రమేష్, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్రప్రకాష్, మంగిలాల్ నాయక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్త,ఎదునూరి సీతారాములు, గాదె చెన్నారవులు పాల్గొన్నారు.

# తాళ్ల చిన్న రామకోటి పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన...ఏఎంసీ చైర్మన్



**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్29) :** మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ చిన రామ కోటి మృతి చెందగా విషయం తెలుసుకున్న కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరాజాదేవి రామకోటి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, సొసైటి డైరెక్టర్ బండి శ్రీనివాస రావు,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు,కిలారు రామారావు,తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్,మూకర విజయరావు, నల్లగట్ల పుల్లయ్య,తాళ్ళ వెంకటేశ్వర్లు,తాళ్ల కృష్ణ,మహిళా నాయకురాలు గూడా జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**కర్షకుని కష్టాలు తుమ్మలకు తెలుసు**

**ఎమ్మెల్యే రాగమయి చొరవతో డీసీఎంఎస్ కేంద్రాలు**

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకంలు... వెల్లువెత్తుతున్న అభినందనలు**

**ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు-పసుమర్తి**



**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్29):** గత ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక తరుగు పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టేవారని, ధాన్యం డబ్బులకు నెలలు పొడవునా తిరగాల్సి వచ్చేదని,ఇప్పుడు రైతులకు ఆ పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులు జీవితాల్లో ఆనందం చూశారని, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు అన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆయన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలం లో రైతులు పండించిన పంటలో ప్రతి గింజను ఈ ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ఐకెపి సెంటర్ లు, డిసిఎంఎస్ ద్వారా, సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని,డబ్బులు వెంటనే వారి ఖాతాలలో జమవుతున్నాయని అన్నారు. గతంలో ఈ మండలంలో డిసిఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేవని,ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశారని అన్నారు.ఇది రైతు ప్రభుత్వం అని వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వతహాగా రైతు కుటుంబం నుండి వచ్చినవారు కనుక కర్షకుని కష్టసుఖాలు ఆయనకు తెలుసు అని వారి క్షేమాభివృద్ధి కోసం ఆయన పరితపించేవాడని అన్నారు.ఈ ప్రాంతంలో పామాయిల్ పంటల కోసం రైతును ఆదుకునేందుకు విశేషమైన కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతును రాజుని చేయాలనే సంకల్పంతో జిల్లాలో ఉన్న మంత్రులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకమైన చొరవ చూపించడం జరుగుతుందని తెలిపారు.రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే ,ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,రైతుల మోహాల్లో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ఎక్కడ చూసినా రైతుల ఖాతాల్లో బోనస్ జమవడంతో ఆనందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. మండలంలో ఇప్పటికే 10 కోట్ల రూపాయలుపైనే బోనస్ రైతుల ఖాతాలలో జమా అయినట్లు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా బొల్లిని నాగరాజు యాదవ్



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా బొల్లిని నాగరాజు యాదవ్ నియమితులయ్యారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఆయన నియామకం కోసం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మియాపురం నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలసాని సంజయ్ రెడ్డి కృషి చేశారు. తనకు సహకరించిన రాష్ట్ర, ఇతర నేతలకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎట్టకేలకు ఇసుక రీచ్‌లు ప్రారంభం

**మధిర లో ఇసుక రీచ్ లను ప్రారంభించిన మైనింగ్ ఏడి సాయినాథ్**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మధిర లో అక్రమ ఇసుక త్రవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేసిన విషయం తెలిసింది.ఇసుక కొరత నేపథ్యంలో విధివిధానాల్లో మార్పులు, చేర్పులు చేసి, అక్రమాలు జరగకుండా ఇసుక తవ్వకాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇసుక తవ్వకాల వల్ల కొరతను తీర్చడంతో పాటు ప్రభుత్వానికి తద్వారా ఆదాయం వస్తుందని భావిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం అక్రమ ఇసుకను అరికట్టుటకు మహిళా సంఘాల ద్వారా ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయాలని యోచనతో మైనింగ్ ఏడి సాయినాథ్ మధిర ఎమ్మార్వో రాళ్ల బండి రాంబాబు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సమక్షంలో శుక్రవారం మధిర మండల పరిధిలోని చిలుకూరు, నక్కలగరువు రేవులో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి లాంచనంగా ఇసుక అమ్మకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్ చిలుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమానూరి వంశీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు మరియు పోలీస్ రెవెన్యూ సిబ్బందితోపాటు ప్రజలు పాల్గొన్నారు

## చెరకు సాగు రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి

**రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు**

**రైతు సంఘం ప్రతిపాదించిన డిమాండ్ల పరిష్కారానికై కృషి చేస్తా**

**మధుకాన్ షుగర్స్ జనరల్ మేనేజర్ కోటయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** చెరకు సాగు రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని, టన్ను చెరుకుకు నాలుగు వేల రూపాయలు ధర ఇవ్వాలని తెలంగాణ చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు,సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చ నరసింహారావు డిమాండ్ చేశారు.తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లిలోని మధుకాన్ షుగర్స్ జనరల్ మేనేజర్ కోటయ్యకు చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ... వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా చెరకు పంట దిగుబడి తగ్గిపోయిందని,మరోవైపు రికవరీ శాతం కూడా తగ్గడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఈ నేపథ్యంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫ్యాక్టరీ యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.స్పందించిన మధుకాన్ సుగర్స్ జనరల్ మేనేజర్ కోటయ్య మాట్లాడుతూ...మధు కాల్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇప్పటికే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించారని చెప్పారు. మరోసారి యజమాన్యంతో చర్చించి రైతులకు రైతు సంఘ నాయకులు ప్రతిపాదించిన డిమాండ్లు పురస్కారానికి సానుకూలంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్,చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తోటకూరి రాజశేఖర్ (రాజు), ఇంటూరి అశోక్,రాసాల కనకయ్య,యనమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈల వేసి... గోల పెట్టి..!














**వనసమారాధనలో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల అల్లరే అల్లరి**

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ :** ఇద్దరు పిల్లలు ఎవరైనా ఒకచోట చేరితే వారు చేసే అల్లరి అంతా ఇంతకాదు... అలాంటిది ఓ సాముహంగా పిల్లలంతా ఒకచోటకు చేరితే వారు చేసే అల్లరి మాటల్లో చెప్పలేం. కార్తీక మాసం పురస్కరించుకుని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో చెరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధనలో పాఠశాల పిల్లలంతా ఓ చోటకు చేరి ఆటలు ఆడుతూ... పాటలు పాడుతూ ... ఈలలు వేస్తూ గోల గోల చేశారు. అల్లరి చేయడానికి కాదేది అనర్హం అన్న చందంగా వనమంతా కలియ తిరుగుతూ సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మధ్యాహ్నం సమయంలో పసందైన వంటకంబు పెట్టించి మరీ పాఠశాల యజమాన్యం పిల్లలందరినీ ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన కాంగ్రెస్ యువ నాయకుడు బిపి నాయక్







**పరిశుభ్రత మెరుగైన పౌష్టికాహారం, నాణ్యమైన విద్య ప్రభుత్వ ధ్యేయం**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ సీఎం ఎనముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మండల కేంద్రమైన బోనకల్ లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బీపీ నాయక్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాల మరియు కళాశాలలోని తరగతి గదులను, వంటగదులను సందర్శించి పాఠశాల పరిశుభ్రత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంట గదులలో తప్పనిసరిగా శుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థునులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. గురుకులాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. రక్షిత మంచినీటి విషయంలో మెరుగైన సదుపాయం అందించాల్సి ఉందని ఇట్టి విషయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రతిపక్షాలు తమ స్వార్ధ రాజకీయాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతాభావం కల్పిస్తున్నారని అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కల్పన కోసం ఇటీవల డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచడం జరిగిందన్నారు.

## పెళ్లిరోజు పురస్కరించుకొని బుక్స్ పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరాలోని 14 వ వార్డులో ఉన్న ఎస్టీ కాలనీ మండల ప్రజా పరిషత్తు స్కూల్ నందు సీనియర్ సభ్యులు లయన్ మిట్టపల్లి వెంకటరమణ మధులతల పెళ్లిరోజు సందర్భంగా ఐదో తరగతి మూడో తరగతి స్కూల్ పిల్లలకు బుక్స్ పెన్నులు ఎరేజర్స్ పెన్సిల్స్ అందించారు అనంతరం కేక్ కట్ చేసి దంపతులను సన్మానించారు అనంతరం అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి లయన్ సభ్యులు తమ పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ 14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ దారెల్లి కోటయ్య మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు ఏపూరి రాజారావు ఏడు నూతల బుచ్చి రామారావు స్కూల్ హెడ్ మాస్టర్ బి పార్వతి ఎస్జిటి వై సుష్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందనలు వెల్లువ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** గణిత శాస్త్రంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు. ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస. రామనుజన్ ఈ నెల 22న పుట్టిన రోజును పురస్కరించుకొని మండలంలోని జిల్లాపరిషత్ , కేజీబీవీ రెసిడెన్సీ పాఠశాల 10వ తరగతి తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థి,విద్యార్థినులకు గణిత శాస్త్రంలో పోటీ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు.ఇంగ్లీష్ మీడియం లో మొదటి స్థానంలో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన సి హెచ్ భావన,రెండోవ స్థానంలో సింగరాయుపాలెం, తుమ్మలపల్లిపాఠశాలకు చెందిన ఏం.నాగ యశస్విని, డి.శ్రీనివాస రావు ఎంపికైనారు.తెలుగుమీడియంలో మొదటి,రెండు స్థానంలో పెద్దామునగాల పాఠశాల కు చెందిన కే.వరుణ్,ఎస్కే. సనీఫ్ సాధించగా,మూడోవ స్థానములో కొణిజర్ల పాఠశాల కు చెందిన జె.రమ్య నిలిచారు.రెసిడెన్సీ పాఠశాల కు చెందిన మొదటి, రెండోవ స్థానంలో ఎస్కే.ముజీబ్ ఆషిక్ లు ఎంపీకైనారు.కన్సోలేషన్ కేజిబివి పాఠశాల కు చెందిన జె.నందిన కైవసంచేసుకున్నారు.తెలంగాణ మ్యాథమేటిక్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉద్దేశించి మండల కన్వీనర్ ఎస్కే.ఖాదర్ మాట్లాడుతూ...మండల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలో పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో కొణిజర్ల ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి,టీ ఏం ఫ్ అధ్యక్ష కార్యదర్శి ప్రసాద్,సరిత,కోశాధికారి ఉపేంద్రయ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## భర్తపై భార్య కత్తితో దాడి

**కుటుంబ కలహాలే కారణం**



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండలంలోని గొల్లపూడి గ్రామంలో శుక్రవారం ఉదయం భర్త పై భార్య కత్తితో దాడి చేసింది ఈ దాడిలో భర్తకు తీవ్ర గాయాలు అయ్యాయి కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్టు తెలుస్తోంది గొల్లపూడి గ్రామానికి చెందిన పోరాల్ల రవిపై అతని భార్య లక్ష్మి కత్తితో దాడి చేసింది గత సంవత్సర కాలం క్రితం వరకు రవి విద్యా శాఖలో వైరా మండలం రెబ్బవరం క్లస్టర్ సిఆర్పి గా పని చేశారు అయితే అతను మద్యం సేవించి విధులకు హాజరు అవుతుండంతోఅధికారులు అతన్ని విధుల్లో నుంచి తొలగించారు గత మూడు సంవత్సరాలుగా రవి అతని భార్య లక్ష్మి మధ్య నిరంతరం కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి ఈ నేపద్యంలో గత నెల 22వ తేదీన రవి అయ్యప్పమాలను ధరించాడు అయితే తన ఇంటి పేరు ఉన్నవారు చనిపోవడంతో గత ఐదు రోజుల క్రితం మాల విరమణ చేశాడు అనంతరం రవి భార్యతో నిరంతరం గొడవ దిగుతున్నాడు అయితే భర్త వేధింపులు తట్టుకోలేక భార్య లక్ష్మి శుక్రవారం ఉదయం రవి పై కత్తితో దాడి చేసింది శుక్రవారం ఉదయం మద్యం సేవించిన రవి ఇంటికి వెళ్లి భార్యతో గొడవకు దిగాడు అంతేకాకుండా భార్యపై దాడి చేయడంతో ఆ సమయంలో కోపంతో ఆమె ఇంట్లో ఉన్న కత్తితో అతనిపై దాడి చేసింది దీంతో అతనికి తీవ్ర గాయాల తో రక్తస్రావం అయింది వెంటనే అతన్ని ఖమ్మంలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ఈ విషయం తెలుసుకున్న వైరా పోలీసులు వెంటనే గొల్లపూడి గ్రామానికి వచ్చి లక్ష్మిని అదుపులోకి తీసుకున్నారు వైరా లోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో టీచర్గా పనిచేస్తున్న ఆమెను భర్త రవి అనుమానించి చిత్రహింసలు గురి చేయడం వల్లే తాను అతనిపై దాడి చేసినట్లు భార్య లక్ష్మి పోలీసులకు తెలిపినట్టు తెలుస్తోంది.

## అండగా ఉంటా... అధైర్యపడకండి

**మిత్రుని కుటుంబమునకు ఆర్థిక సహాయం**

**పాస్టర్ ఎనోష్ కుమార్**



**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్29) :** పట్టణ కేంద్రంలో మోదుగు వెంకటేశ్వర్లు (ట్రైసన్ )ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ కార్యదర్శి ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్ శుక్రవారం వారి నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అండగా ఉంటా అధైర్యపడకండి అని ట్రైసన్ కుటుంబ సభ్యులకు ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఏ సమస్య వచ్చినా నెనున్నాననే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరు సుమన్ తరితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు అందించాలి :జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లినిక్**

**సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల కోసం ప్రత్యేకంగా హెల్పర్ల ఏర్పాటు**

**సీనియర్ సిటిజన్స్ వైద్య సేవలు విభాగాన్ని వినియోగించుకోవాలి**

**జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ -29:** సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సిన పద్ధతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డు లోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్ధుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల విభాగంలో ప్రత్యేకంగా ఓపి నిర్వహించడం జరుగుతుందని, దీనిని అవసరమైన వృద్ధులు వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల కోసం వస్తే మన కుటుంబ సభ్యులు వచ్చినట్లు భావించి చికిత్స అందించాలని, సీనియర్ సిటిజన్స్ విభాగంలో స్టూలు కాకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష గది వద్దనే టెస్టులు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, వృద్ధులను ఆసుపత్రిలో అటు, ఇటు తిప్పకుండా ఒకే దగ్గర సేవలు అందే విధంగా చూడాలని అన్నారు. ప్రతి ఓపి రూమ్ వద్ద వైద్యులు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో తెలుపుతూ స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బంది ఔట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్న జాబితా వివరాలతో కూడిన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఫార్మసీ ఇంటర్న్ షిప్ క్రింద విధులు నిర్వహించే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని, ఇంటర్న్ షిప్ సమయంలో విధులకు హాజరు కాకపోతే భవిష్యత్తులో విధులు ఎలా నిర్వహిస్తారని, రాని ఫార్మసీ స్టూడెంట్ ల పై వారి కళాశాల ప్రిన్సిపల్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయిస్తామని, అత్యధికంగా అవసరమున్న చోట వీరి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఎక్కడపడితే అక్కడ ఉన్న గోడ ప్రతులను తొలగించి, ఎంట్రన్స్ లోపల ఒకే దగ్గర కనపడే విధంగా అంటించాలని అన్నారు. ఆసుపత్రిలో లైటింగ్ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ -2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి :స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ







**తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి**

**ఇందిరా మహిళా శక్తి యూనిట్‌లు లాభ సాటిగా నడిచేలా చర్యలు**

**కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ -29 :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు, సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఐఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు. సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ పాటించాలి...రోజా రాణి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెనూ ప్రకారం భోజనం వడ్డి%శీ%చాలని ఎంపీడీఓ రోజా రాణి సూచించారు.మండలంలోని పెద్దమునగాల గ్రామ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు.అనంతరం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ వంటశాలను తనిఖీ చేసారు.ప్రతి రోజు మెనూ ప్రకారం వంట తయారు చేయాలన్నారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొని ఆమె మాట్లాడుతూ... పిల్లల బౌష్యత్ తల్లి దండ్రుల చేతిలో వుంటుందని,విద్యతో పాటు మంచి,చెడు గురించి పిల్లలకు అరమైయ్యే విధంగా చెప్పాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## హలో మాల చలో హైదరాబాద్

**మాలల సింహగర్జన సభను విజయవంతం చేయండి**

**మాల మహానాడు ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్**

**పాగ యోనా పిలుపు**




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ :** నవంబర్ 29 ఖమ్మం నగరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాల మహానాడు హైదరాబాదులో డిసెంబర్ 1 ఆదివారమున పే రేడ్ గ్రౌండ్ లో జరుగు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని మనసారా కోరుకుంటూ మతోన్మాద మనువాదులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మాలలు లేరని మనువాదులని అవాక్కులు చవాకులు పేలుతున్నారు మతోన్మాద పార్టీలకు మద్దతు ఇచ్చింది ఎవరు. ఎవరు మనువాదులు గుర్తుంచుకోవాలని మాలలు మనువాదులు కాదు మల్ల యోధులు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు మూడు ఎకరాల భూమి దళిత బంధు పేరుతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జనకు లక్షలాదిగా ఖమ్మం జిల్లా ప్రజలు తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని ద్రిర్బంధం చేయాలి మాలల సత్తా ఏంటో చూపించాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో మాలలు కృషితోనే ప్రభుత్వ ఏర్పడిందని గుర్తించాలి సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి ఉమ్మడి రిజర్వేషన్ యధావిధిగా కల్పించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కొట్టే సుధాకర్, గుమ్మడి కనకరాజు, ఎజ్జు ఏలియా, కొరివి దయానంద్, తురక నాగేశ్వరరావు, కొప్పుల లక్ష్మీనరసింహారావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## భైరవునిపల్లిలో విజయవంతమైన పశు వైద్య శిబిరం

**రైతులు పశు సంపదతో ఆర్థికాభివృద్ధి సాధించాలి**

**పశు వైద్యాధికారి డాక్టర్. సాహిత్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని భైరవునిపల్లి లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరం విజయవంతమైంది.69 దూడలకు నట్టల నివారణ మందు ను త్రాగించారు.35 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.21 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో దూడల ప్రదర్శన నిర్వహించారు.మొత్తం 69 దూడలు పాల్గొన్నాయి. వాటిలో బలవర్ధకమైన వాటిని ఎంపిక చేసి రైతులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా చెరువుమాధారం పశు వైద్యాధికారి డాక్టర్. సాహిత్య మాట్లాడుతూ...రైతులు పశు సంపదతో ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు.వైద్యుల సూచనలు పాటించి పెంపకంలో మెళుకవలు పాటించాలని అన్నారు. సీజన్ లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ జి శంకరయ్య, ఎం.వెంకటేశ్వరరావు, జేవివో రామారావు, గోపాల మిత్రులు వై వెంకటేశ్వరరావు,వెంకట ప్రసాద్, వి.ఆంజనేయులు, నరసింహారావు,నరేష్, నాగరాజు, వెంకట్రావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సి వసతి గృహ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం వారిచే, ఉచితంగా పంపిణీ చేసిన స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.

# సింగరేణి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం పెంచాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ను కలిసిన మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** శుక్రవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, దయానంద్ విజయకుమార్ లు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గంలో మీ సమస్యల గురించి చర్చించడం జరిగింది. అవి సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామ సింగరేణి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం పెంచాలి అని ,రేజర్ల గ్రామ సింగరేణి భూ నిర్వాసితులకు గతం లో నష్ట పరిహారం అందని రైతులకు నష్ట పరిహారం అందించాలి అని కలెక్టర్ తో చర్చించినారు. అనంతరం సీతా రామ ప్రాజెక్ట్ యాతాలకుంట భూ నిర్వాసితులకు ఇంకా 5 కోట్ల నష్టపరిహార పెండింగ్ నిధులు గురించి మరియు సత్తుపల్లి సింగరేణి పలు సమస్యలు సత్తుపల్లి నియోజకవర్గం రైతు సోదరుల సమస్యలు గురించి మరియు కల్లూరు, సత్తుపల్లి ఖబరస్తాన్ గురించి కలెక్టర్ తో చర్చించినరు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ వనభోజన మహోత్సవం

### ఆటపాటలతో అలరించిన విశ్వబ్రాహ్మణ బంధువులు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఖమ్మం నగరం 60వ డివిజన్ రామన్నపేట మామిడితోటలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చల పద్మాచారి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వనసమారాధన మహోత్సవం వనభోజన కార్యక్రమాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతంతో ప్రారంభించిన కార్యక్రమం మధ్యాహ్నం వనభోజనాలు, ఆటపాటలు సంస్కృతి కార్యక్రమాలతో ముగిశాయి. వన సమారాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విశ్వకర్మ భగవానునికి, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. సత్యనారాయణస్వామి వ్రతం పీటల మీద దాదాపు 50 జంటలు కూర్చుని వారి భక్తి భావనను చాటుకున్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వబ్రాహ్మణ సోదరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన సమారాధన మహోత్సవ బాధ్యులు బచ్చల పద్మాచారి, కేసోజు వీరాచారి, కొత్తూరు రామాచారి, చెన్నోజు పుల్లయ్య, మండలోజు వాసుదేవాచారి, దించినాల రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి







**ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు . రామన్నపేట లోని మామిడితోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కులస్తుల వనసమారాధనలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం ఖానాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ ను ప్రారంభించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బొక్క ఇంద్రసేనా రెడ్డి ని పరామర్శించారు.

# స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తాము





### ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామం లోని మెగా ఫుడ్ పార్క్ ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకస్మిక తనిఖీ చేసి మెగా ఫుడ్ పార్క్ లోని పలు పరిశ్రమలను సందర్శించారు. ఫుడ్ పార్క్ జోనల్ మేనేజర్ మహేశ్వర్ ద్వారా ఫుడ్ పార్క్ సంబంధిత వివరాలు తెలుసుకొని బుగ్గపాడు స్థానిక ప్రజలు , ఫుడ్ పార్క్ కు ఆనాడు భూములు అందించిన రైతులు ఫుడ్ పార్క్ లోని అధికారులు, కాంట్రాక్టర్ ల వలన తమకు కలిగిన సమస్యలు గురించి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కీ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యే బుగ్గపాడు ఫుడ్ పార్క్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ను, ఫుడ్ పార్క్ లో నిర్మించిన పలు పరిశ్రమ భవనాలను పరిశీలించి త్వరలో నూతనం గా ప్రారంభించాబోయే "డ్రై ఫ్రూట్ " పరిశ్రమ ను పరిశీలించి కాంట్రాక్టర్ కు నాణ్యత, పనులు, సెక్యూరిటీ గురించి పలు సూచనలు తెలియజేసారు. ఎమ్మెల్యే, దయానంద్ విజయకుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు , ఐ టి శాఖ మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో బుగ్గపాడు ఫుడ్ పార్క్ అభివృద్ధి కీ నూతన పరిశ్రమల ఆహ్వానానికి కృషి చేస్తాము అని ఫుడ్ పార్క్ లో నాన్ టెక్నికల్ ఉద్యోగాలు స్థానిక ప్రజలకు 100% ఇవ్వాలి అని సంబంధిత అధికారులకు తెలియజేసారు ఫుడ్ పార్క్ అభివృద్ధి కోసం వెంటనే ముఖ్య మంత్రి , తుమ్మల , ఐ టి మినిస్టర్ , ఖమ్మం జిల్లా కలెక్టర్ తో చర్చించి త్వరతగిన అభివృద్ధి కీ కృషి చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తాము అని తెలియజేసారు.ఫుడ్ పార్క్ లో ఇంకా భూములు అందించిన కొంతమంది రైతులకు డబ్బులు రాకపోవటం తో వాటి గురించి ప్రభుత్వం తో మరియు అధికారులు తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఎంపీడీఓ,జోనల్ మేనేజర్ మహేశ్వర్, జె ఈ శివ, ఎస్ ఐ, సీ డీ పీ ఓ , కాంట్రాక్టర్ వాహాబ్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, సుబ్బారెడ్డి, నరేంద్ర రెడ్డి, కిసర రాంబాబు,బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొరకట్ పాడులో వీధిదీపాల వెలుగులు



### సూర్య కథనానికి స్పందన
### బాగయిన చేతి పంపులు
### ఎంపిడివో చొరవతో సమస్య పరిష్కారం
### సూర్య దినపత్రికకు అభినందనల వెల్లువ




**చర్ల, సూర్య(మేజర్ న్యూస్) –** సూర్య కథనాలతో అధికారులు దిగి వచ్చారు.సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కొరకట్ పాడు గ్రామాన్ని సందర్శించిన అధికారులు. చేతి పంపులను బాగు చెయించడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అంధకారంలో ఆదివాసీ గ్రామం అంటూ ఈ నెల 27 సూర్య దినపత్రికలో వెలువడిన కథనం పాఠకులకు విదితమే. ఈ కథనంపై స్థానిక ఎంపిడిఓ ఈదయ్య స్పందించారు. పంచాయతీ కార్యదర్శితో కలిసి ఆదివాసీ గ్రామాన్ని సందర్శించారు. ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు .తక్షణమే విద్యుత్ వెలుగులకు మార్గం చూపారు. ఎంపీడీఓ చొరవతో పంచాయతీ అధికారులు విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. చేతి పంపు మరమ్మతులకు గురి అవ్వడంతో బాగు చేయించారు. ఏడాది కాలంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వార్తగా మలచి అధికారులను కదిలించి తమ సమస్యల్ని పరిష్కరించిన సూర్య విలేఖరిని ఆదివాసీ ప్రజలు అభినందించారు. ఇలాగే మండలంలో మారుమూలన ఉన్న గ్రామాలలోని సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలని కోరారు.

# అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి

### టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)–** పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు, జిల్లాలోని తాసిల్దారుల తో అయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం, చర్ల మండలాలు మారు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం, చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ తమ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.లబ్దిదారుల ఎంపికలో అధికారులు, ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

# తన గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ ను వితరణ చేసిన కోకో కోలా నరసింహారావు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన మల్లెల నరసింహారావు (కోకోకోలా డీలర్) తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో సొంత ఖర్చుతో ఫ్రీజర్ బాక్స్ ను శుక్రవారం గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అకాల మరణం చెందితే ఫ్రీజర్ బాక్స్ కొరకు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందుల దృశ్య ఫ్రీజర్ బాక్స్ గ్రామానికి అందజేశానన్నారు. గతంలో ఆయన కరోనా విపత్తు సమయంలో అన్నదానాలు, పాలు, పళ్ళు, మాస్కులు పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆధ్యాత్మికత పెంపొందించడానికి పలు దేవాలయాలకు తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. ఇలా సొంత గ్రామానికి సేవ చేస్తున్న మల్లెల నరసింహారావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేముల రమణారావు, వేముల వెంకటేశ్వరరావు, వేముల నరేష్ బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖశైవక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక మాస లో వచ్చే మాస శివరాత్రి పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు తలంబ్రాలు నూతన వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ సాయి శర్మ వేదమంత్రాలతో భాజా భజంత్రీలతో కళ్యాణ ప్రాముఖ్యత వివరిస్తూ కళ్యాణాన్ని జరిపించారు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు దూర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం భక్తుల సహాయ సహకారాలతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# కావిడగుండ్ల పాఠశాలను పరిశీలించిన అధికారులు

**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రవీణ్కుమార్, మండల పంచాయతీ అధికారి ప్రసాదరావు, ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు మండలంలోని కావిడగుండ్ల ఆశ్రమ గిరిజన బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే ఆహార పదార్థాలను రుచి చూశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపరిశుభ్రత వాతావరణ వలన విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి





**మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి, కమిషనర్ శ్రీకాంత్**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ద మ్మలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను రూపొందించిందని, సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని వారు సూచించారు. డ్వాక్రా రుణాలు తీసుకొని గ్రూపుల ద్వారా కలిసికట్టుగా వ్యాపారాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు అందుతాయని వారు తెలిపారు. మున్సిపల్ భవన ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటు ధరల్లో విక్రయిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వారు అభినందించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను తయారుచేసి విక్రయిస్తే వ్యాపారం పుంజుకుంటుందని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుష్ షావలి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్, సయ్యద్ ఆజాం, మెప్మా సభ్యురాలు నాగమణి, డ్వాక్రా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక ఉద్యమకారుని భార్యకు దక్కిన గౌరవమే చైర్ పర్సన్ పదవి

**కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పెద్దపీట**

**కేటిఆర్ సారధ్యంలో మున్సిపాలిటీకుమహర్దశ**

**కేసిఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యం**

**రేవంత్ రెడ్డిది గద్దె కింద ఒక మాట.. గద్దెనెక్కినాక ఒక మాట..**

**అమలు కానీ హామీలను నమ్మి మోసపోయాం**

**మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**దీక్షా దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసిన చైర్ పర్సన్ ప్రసంగం**



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి ప్రాంతంలో ఆంధ్రా పాలకులకు ఎదురొడ్డి నిలబడిన ఒక ఉద్యమకారుని భార్యకు దక్కిన గౌరవమే చైర్ పర్సన్ పదవి అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పెద్దపీట వేస్తుందని, కేటిఆర్ సారధ్యంలో మున్సిపాలిటీలకు మహర్దశ కల్పించారని, కేసిఆర్తోనే బంగారు తెలంగాణ సాధ్యమని, రేవంత్ రెడ్డిది గద్దె కింద ఒక మాట.. గద్దెనెక్కినాక ఒక మాట.. ఉందని, అమలు కానీ హామీలను నమ్మి మోసపోయునమని, రాబోవు కాలంలో దీక్షా దివస్ స్ఫూర్తితో మరింత ఉద్యమాలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, దిక్షా దివస్ ఇన్చార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియా నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్, భద్రాచలం ఇన్చార్జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ 420 హామీలతో గద్దెనక్కిన రేవంత్ రెడ్డి కేవలం రెండే రెండు హామీలు అమలు చేసి తెలంగాణ ప్రజలనుమోసం చేశారని విమర్శించారు. ఉచిత బస్సు పెట్టి ఇంట్లో ఉన్న మహిళలను బస్సుల్లో అల్లం వెల్లుల్లి పొట్టు తీసుకోవడానికి, సరదా కబుర్లు చెప్పుకోవడానికి ఉపయోగపడేలా మార్చారని, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఉన్న పథకాలను ఎత్తేశారని అన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో నాలుగు నెలలకు కలిపి వేలల్లో వసూలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో కేటిఆర్ సారధ్యంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పదవుల కోసం పార్టీ మారిన నాయకులు కాంగ్రెస్ పార్టీ విధానాలతో తలలుఎక్కడ పెట్టుకోవాలో తెలియడం లేదని, జై తెలంగాణ అని నినాదం ఇస్తే నోరు మెదపలేని దుస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాగానే తనపై అవిశ్వాసం పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ముగ్గురు మంత్రులు ఉండి కూడా అవిశ్వాసంతో ఏమీ చేయలేకపోయారని, ఉద్యమ నాయకుని భార్యగా ఇలాంటి కుటిల ప్రయత్నాలకు భయపడలేదన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో సందర్భాలలో ఉద్యమకారులకు భోజనాలు వండి పెట్టిన రోజులు మరచిపోలేనివని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరు తెలంగాణలో తేటతెల్లం అయ్యిందని, రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదేనని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పెద్దపీట వేస్తుందని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసిఆర్ కానున్నారని తెలిపారు. అబద్దపు హామీలకు చరమగీతం పాడడం ఖాయమన్నారు.

# వ్యవసాయ కార్మికులకు రూ 12వేలు చెల్లించాలి

**అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చెయ్యాలి**

**ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం**




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కింద సంవత్సరానికి రూ 12 వేలు అందజేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి రూ 10 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేసారు. కొత్తగా వృద్ధాప్య పెన్షన్ లబ్ధిదారులకు ఇవ్వాలని, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దేశ్ పాండే కు వినతి పత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాల సాధించేందుకు కృషి

### విద్యార్థులకు అదనపు తరగతులు

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంచి వార్షిక పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించేలా సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ నాటికి సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేపట్టుటకు ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ప్రత్యేక ప్రణాళికను చేపట్టారు. వెనుకబడిన విద్యార్థులకోసం ప్రత్యేక తరగతులను నిర్వహించి వారిలో ప్రతిభను మెరుగుపర్చి 10వ తరగతి ఉత్తీర్ణతచెందేలా తర్ఫీదునిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, సాయింత్రం 4.15 నుండి 5.15 వరకు సబ్జెక్టువారీగా అదనపు తరగతుల ప్రణాళికను చేపట్టి తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతీ సబ్జెక్టు టీచరు 6గురు విద్యార్థుల్ని అడాప్ట్ చేసుకొని వారిని సమన్వయ పరుస్తూ ప్రతీ రోజు తరగతులకు హాజరయ్యేలా చూస్తున్నారు. ప్రతీ సబ్జెక్టులో పునశ్చరణ తరగతులు నిర్వహించి రోజుకో సబ్జెక్టులో లఘు పరీక్షను నిర్వహించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేస్తున్నారు.



సబ్జెక్టు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ తరగతులు నిర్వహిస్తున్నామని సి గ్రేడు విద్యార్థులకు ఈ ప్రత్యేక తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రతీ విద్యార్థి ఈ తరగతులను వినియోగించుకునేలా తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించామని 10వతరగతి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరూ ఎంతగానో సహకరిస్తున్నారని వెనుకబడిన విద్యార్థులకుసూచనలు ఇస్తూ వారి అనుమానాలను నివృత్తి చేస్తూ చదువులో ముందుండేలా ప్రోత్సహిస్తున్నారని ప్రధానోపాధ్యాయురాలు హరిత అన్నారు.

# పూసుకుంటలో పర్యటించిన ఐటీడీఏ బృందం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – మండల పరిధిలోని మారుమూల గుత్తి కోయిల గిరిజన గ్రామీణ అటువంటి గవర్నర్ దత్తత పూసుకుంట గ్రామంలో శుక్రవారం మండల అధికారులతో కలసి ఐటిడిఏ భద్రాచలం బృందం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే గ్రామంలో నివసించే గిరిజనులు జీవించడానికి పలు సదుపాయాలను ఏర్పాటుకు తగు సూచనలు చేసి వారి సలహాలు తీసుకున్నారు. స్వయం ఉపాధికోసం బుట్టల అల్లికలపై అవగాహన కల్పించి బుట్టల తయారీకి సహకారం అందించాలని అధికారులను గ్రామ ప్రజలు కోరారు. ఈ క్రమం లో నే గ్రామంలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో సోలార్ లైట్లు వ్యవసాయాలకు పరికరాలను ఐ టీ డి ఏ ద్వారా అందించాలని అధికారులను కోరారు. ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి గ్రామ అభివృద్ధి కి తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ చందా నరేష్, మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో యు వి ఎన్ భాస్కరరావు, హార్టికల్చర్ ఏడి ఉదయ్, జిల్లా ఐటీడీఏ జాబ్ మేనేజర్ హరికృష్ణ, ట్రై కార్ సెక్షన్ అధికారి రామ్ కుమార్, డ్రైవర్ వెల్ఫేర్ ఏ ఈ సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

### దీక్షా దివస్ లో పాల్గొని మాట్లాడిన జిల్లా అధికార ప్రతినిధి గిరిబాబు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – భద్రాద్రి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు పాల్గొని మాట్లాడారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షతో పోరాడారన్నారు.తెలంగాణ వచ్చేడో..కేసీఆర్ సచ్చుడో..అనే నినాదంతో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకొచ్చారన్నారు. నాటి దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున లేచిందంటూ కేసీఆర్ మడమ తిప్పని పోరాటాన్ని నేతలు గుర్తు చేసుకున్నారు.నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందని, హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని ఎండగడతామని గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల



అధ్యక్షుడు చావా వెంకట రామారావు, బానోత్ చిన్న, మాజీ సర్పంచ్ భూక్యా రాములు, మాజీ మార్కెట్ డైరెక్టర్ బానోత్ చందర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోత్ బిక్కు, మాలోత్ బీమా, బానోత్ చిన్న ,అంగోత్ సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి కంచుకోట భద్రాచలం ఏజెన్సీ

### కొడాలి శ్రీనివాస్, కోనేరు రాము

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)** – భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట వంటిదని ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాస్, కోనేరు రాము అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. నియోజకవర్గాన్ని మైదాన ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబు ప్రభుత్వాలకు దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా ఉందని ఈ అవకాశాన్ని అందుపుచ్చుకొని ముమ్మరంగా సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసేందుకు కార్యకర్తలు నాయకులు



పార్టీని పటిష్ట పరుస్తూ సైనికుల వలె పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కొన్ని పార్టీలు తెలుగుదేశం పార్టీని తెలంగాణలో లేకుండా అనగదొక్కాలని ప్రయత్నించాయని చివరకు నేడు వారే కనుమరుగయ్యారని విమర్శించారు.రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కూటమిగా పోటీ చేసి తెలంగాణలో జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యడారి సత్యనారాయణ, నల్లూరి మురళి, ఎడ్ల సత్యనారాయణ, కాకర్ల సుందరం, చిన్నబాబు, హరికృష్ణ, రమేష్, సుధాకర్, బాబీ, వెంకటనారాయణ, గంగరాజు, సారయ్య , లక్ష్మి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్‌లో ఉద్యమకారులకు సన్మానం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్ష దివాస్ లో 2001లో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు కుమ్మరి కిరణ్ కుమార్, లాలు లను బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్, వద్దిరాజు రవిచంద్ర, వనమ వెంకటేశ్వరరావు, మెచ్చ



నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో టేకులపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్, బోడ బాలు నాయక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాల మహానాడు సింహ గర్జన మహాసభను జయప్రదం చేయండి

### మాల మహానాడు మండల అధ్యక్షుడు కారకపల్లి సుధాకర్

### సింహ గర్జన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** డిసెంబరు 1వ తేదీన జరగబోయే మాల మహానాడు సింహ గర్జన మహాసభను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు కరకపల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మాల మహానాడు మండల కార్యదర్శి వేమూరి సత్యం, పాదయాత్ర జిల్లా సభ్యులు పరమ ప్రభాకర్ ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభ కరపత్రాలను, వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ డిసెంబర్ 1వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే మహాసంగ్రామ సింహ గర్జన మహాసభకు మాల కమ్యూనిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మండల వ్యాప్తంగా ప్రతిగ్రామం నుండి, ప్రతికుటుంబం నుండి ఒక్కరు, ఇద్దరికీ తగ్గకుండా సింహ గర్జన సభకు విచ్చేసి, మాలల ఐక్యతను చాటాలని అన్నారు. ఈ సభ ద్వారా కేంద్రం, రాష్ట్రాల కళ్ళు తెరిపించేలా, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాలల సత్తాను చాటేందుకు, ఈ సమావేశం సభ, ఎంతో కీలకంగా మారనున్నదని చెప్పారు. మాలల భవిష్యత్ తరాల పిల్లలు, విద్యార్థులు, ప్రజల కోసం సింహ గర్జన సభను ప్రతి ఒక్కరూ స్నేహభావంగా మలుచుకునేలా మాలలందరం ఉవ్వెత్తున ఎగిసిపడుతూ శనివారం సాయంత్రం వివిధ వాహనాలు, రైలు మార్గం గుండా అధిక సంఖ్యలో పాల్గొని మాలల దమ్ము ధైర్యాన్ని అధికార ప్రభుత్వ నాయకులతో పాటుగా ఎస్సీ వర్గీకరణను ప్రోత్సహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు సైతం దిమ్మతిరిగేలా మాలల సింహగర్జన సభ నిర్వహించాలని, దానికి మీ వంతు కథం కదం తొక్కుతూ, లక్షలాదిమంది తరలి రావాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లకమల్ల శేఖర్, గాదుదుల ప్రసాద్, పరమ స్వామిదాస్, చిరంజీవి, దాసు, మల్లిపెద్ది కిషోర్, రాము, రత్తయ్య, భరత్ చంద్ర (జోజి), దానియేలు, తదితరుల పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 30, నవంబర్ 2024

## కోరం లక్ష్మిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### త్వరగా కోలుకోవాలని శాలువా,పుష్పగుచ్చం తో సన్మానం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని హైదర్ గూడ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే లక్ష్మి త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షిస్తూ ఇల్లందు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, పుష్పగుచ్చం తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ లో పూనెం సురేందర్,పాయం కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ పాయం లలిత, భార్గవ్, పాల్గొన్నారు.

## సిపిఎం టౌన్ కార్యదర్శిగా లిక్కి బాలరాజు ఎన్నిక



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** సిపిఎం కొత్తగూడెం టౌన్ కార్యదర్శిగా లిక్కి బాలరాజు ఎన్నికయ్యారు. శుక్రవారం ప్రగతినగర్లో జరిగిన టౌన్ మహాసభలో బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కొత్తగూడెంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అవుతున్నామని తియజేసారు. ఇల్లాస్తలాలు, హాస్పిటల్, క్రమబద్దీకరణ పట్టాలు, బై పాస్ రోడ్డు, తదితర సమస్యలపై తీర్మానాలు చేశారు. టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులుగా భూక్యా రమేష్, డి.వీరన్న, యస్.లక్ష్మి, నందిపాటి రమేష్లు ఎన్నికయ్యారు.

## మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఎంఈఓ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయం ముందు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మండలా విద్యాశాఖ అధికారి టివిఆర్ఎన్ స్వామి కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సుల్తానా సిఐటియు జిల్లా నేతలు అబ్దుల్ నబీ తాళ్లూరు కృష్ణ సంఘం మండల కార్యదర్శి కుమారి మాట్లాడుతూ మధ్యాన భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు జీతాలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని,పెండింగ్ లో ఉన్న గుడ్ల బిల్లులు ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాలకు వేస్తున్నట్టు గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గుడ్లను సరఫరా చేయలేని పక్షంలో డిసెంబర్ ఒకటో తారీకు నుండి గుడ్లు పెట్టడం మానేస్తమని ,ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని అవసరమైన గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎంఈఓ టీవీఆర్ఎన్ స్వామి స్పందిస్తూ గుడ్ల బిల్లులు మెనూ ఛార్జీలకు సంబంధించి ప్రభుత్వానికి మీ వినతులు పంపుతామనీ,పెంచే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని ఆందోళనకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మి కులు బుర్రి పద్మ, రాణి, జయ, కౌసల్య, రాములమ్మ, పగద్మ, స్వరూప, సరస్వతి, లచ్చుమ్మ, లీలా,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లకావత్ వెంకటేశ్వర్లుకు అభినందనలు వెలువ



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా లకావత్ వెంకటేశ్వర్లుని నియామకం చేసిన సందర్బంగా శుక్రవారం భద్రాచలం పట్టణం లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభినదన సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యావంతులు అందరితో కలిసి ఉండే మంచి మనసు కలిగిన జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లాకావత్ వెంకటేశ్వర్లు వారి దంపతులను సభ వేదికపై ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ లకావత్ వెంకటేశ్వర్లు గతం లొ దిశ కమిటీ సభ్యులుగా, తదుపరి ఆత్మ కమిటీ చైర్మన్ గా, ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా అంచెలంచెలుగా ఎదుగుతున్న, అందరితో సౌమ్యంగా ఉంటు, అందరి మనిషిగా ఉంటున్న ఎల్. వి. ముమ్ముందు మరిన్ని పదవులు అలంకరించాలని, భవిష్యత్తులో భద్రాచలం అభివృద్ధికి తోడ్పాటు అందిచాలని, ఈ గౌరవం భద్రాద్రి పౌరులదరికి దక్కినట్లు భావిస్తున్నామని వక్తలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, పాకాల దుర్గాప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్ఫక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డా. గోళ్ళ భూపతి రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలాజీ , కార్యదర్శి సాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, హరిశ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, పల్లింటి దేశప్ప, సోమరౌతు శ్రీనివాస్, గాదె మాధవ రెడ్డి, ఎస్. కె. అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్లో జలిగే రైతు పండుగను విజయవంతం చేయండి

### యల్ యస్ సీ యస్ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రైసింగ్ నినాదంతో ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ జరిగే రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో మండల రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎల్ ఎస్ సి ఎస్ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిందన్నారు. సన్న వడ్ల రకాలకు రైతులకు బోనస్ నందించి రైతుల చే రైతు ప్రభుత్వం గా నీరాజనాలు అందుకుంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే మహబూబ్ నగర్ లో నిర్వహించే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాల్గొని ప్రసంగిస్తారని ఈ దిశలోనే రైతులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నండూరి స్ఫూర్తితో... లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

### సీఐటీయూ ఆధ్వర్యంలో నండూరి 23 వ వర్ధంతి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) –** కార్మికోద్య నిర్మాత సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి నండూరి ప్రసాద్రావుకి స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేయటమే నండూరి ప్రసాద్రావుకి నివాళి అర్పించినట్లు అవుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ –సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. నండూరి ప్రసాద్తరావు 23వ వర్ధంతి సభను సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది. నండూరి చిత్రపటానికి మంద నరసింహారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యత కోసం నండూరి ప్రసాదరావు విశేషమైన కృషి చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న గొప్ప దేశభక్తుడని కొనియాడారు. సిఐటియుని ఏర్పాటు చేయడంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా సంఘటిత అసంఘటిత రంగాల్లో అనేక కార్మిక సంఘాలను నండూరి నిర్మాణం చేశారని తెలిపారు. నేడు బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కుల పై తీవ్రమైన దాడి చేస్తుందని విమర్శించారు. లేబర్ కోడ్లను అమలు చేయడం ద్వారా కార్మిక హక్కులన్నీ రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించుకోవడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను సమరశీల పోరాటాల ద్వారా ప్రకటించాలని పిలుపునిచ్చారు. పని గంటల పెంపు ,నిజవేతనాల కోత, ఉమ్మడి బేరసారాల హక్కు, పిఎఫ్ ,పెన్షన్ తదితర చట్టబద్ధమైన హక్కులన్నింటిని కేంద్రం రద్దు చేయాలని ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు కలిసి ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వర్ధంతి సభలో సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ, జిల్లా సీనియర్ నాయకులు జి.రాజారావు, జిల్లా ఆఫీస్ బేరర్స్ బొల్లి వెంకటరాజు, పిట్టల అర్జున్, ఈసం వెంకటమ్మ, దొడ్డ రవికుమార్, డి.వీరన్న, గద్దల శ్రీను, సిఐటియు నాయకులు గడల నరసింహారావు, సమ్మయ్య, వై.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో మెళకువలతో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** గణితంలో విద్యార్థులు మెళకువలు నేర్చుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో గౌట్ హై స్కూల్ టేకులపల్లి విద్యార్థులు వి శ్రీహరిణి, నీరజ్, అక్షిత్, వికాస్ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించినట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు. గణిత ఉపాధ్యాయులు స్వరూప, సురేష్, రాణి, లెనిన్ లు విద్యార్థులను అభినందించారు.



# సింగరేణి కల్పిస్తున్న అవకాశాన్ని మహిళా ఉద్యోగులు సద్వినియోగపర్చువాలి



జిఎంలు సురేష్‌బాబు, కవితా నాయుడు, ఏసిఎంఓ ఉషా

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణి యాజమాన్యం కల్పిస్తున్న అవకాశాన్ని మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కమిటీ సభ్యులైన జిఎం (ఐఈ) టి.సురేష్‌బాబు, జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితానాయుడు, ఏసిఎంఓ ఎం.ఉషాలు అన్నారు. శుక్రవారం సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా బదిలీ వర్కర్ మరియు మహిళా జనరల్ మజ్దూర్లకు కార్పొరేట్ ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులలో ఉద్యోగ ఉన్నతి అవకాశాలు పొందుటకు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్‌ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... సింగరేణి యాజమాన్యం మహిళలకు, యువతులకు వారి అర్హతకు తగిన ఉద్యోగ నియమాకాలు చేస్తూ వారికి సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందన్నారు. పురుషులతో పాటు సమానముగా మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభతో సమాజంలో, దేశంలో ఎంతో గౌరవ ప్రతిష్ట పొందుతున్నారని తెలిపారు. అదేవిధముగా సింగరేణి సంస్థ ముఖ్యముగా బొగ్గు ఉత్పత్తిపైన ఆధారపడిఉందని, సంస్థలో కారుణ్య నియామకము ద్వారా బదిలీ వర్కర్ ఉద్యోగం పొందే డిపెండెంట్లలో మహిళా అభ్యర్థులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారని, వారందరికీ కూడా సముచిత ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహించి వారందరికి ఉపరితల గనులలో, ఆసుపత్రులలో, డిపార్ట్మెంట్ లలోని వివిధ విభాగాలలో గుర్తించబడిన ఖాళీలు అయిన కన్వేయర్ ఆపరేటర్, పంప్‌ఆపరేటర్, వాల్వ్‌ఆపరేటర్ (సర్ఫేస్), కుక్, కుక్‌హెల్పర్, వెండర్, ఆఫీస్ అటెండెంట్, స్వీపర్, స్టోర్స్ ఇష్యూ మజ్దూర్, సాంప్లింగ్ మజ్దూర్, సెక్యూరిటీ గార్డ్ తదితర పోస్టులలో లలో ఉద్యోగ ఉన్నతి అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ ఏరియాలో పని చేస్తున్న సింగరేణి మహిళా ఉద్యోగులు చేరటానికి పైన పేర్కొన్న ఖాళీల యందు తగు శిక్షణ పొంది అంకిత భావంతో సమర్ధవంతంగా పని చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కౌన్సిలింగ్‌లో 76 మంది మహిళా ఉద్యోగుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సైన్, డిజిఎం (పర్సనల్) బి.రాజగోపాల్, పర్సనల్ మేనేజర్ సివిఎస్.మూర్తి, ఇతర అధికారులు, కార్పొరేట్ ఏరియా సింగరేణి మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)**– గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ సూచనల మేరకు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాఖ అధికారి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం సిబ్బందికి శిక్షణ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలపరిధిలో సులానగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 2నుండి 15కు వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం పై వైద్య సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ శుక్రవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ,9 గంటల వరకు 20 ఇండ్లను దర్శించి, ప్రతీ కుటుంబంలోని ప్రతి ఒక్కరిని పరిశీలించి, అనుమానాస్పద వ్యాధి లక్షణాలు ఉంటే, వారిని గుర్తించి తగిన పరీక్షలు చేసి వారికి వెంటనే మందులు ఇప్పించాలన్నారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## రూ 10వేలు వేతనం అమలుచేయాలి



**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ 10వేలు వేతనం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు వాగ్దానం చేశారని ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కావస్తున్నప్పటికీ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు ఒక్క రూపాయి కూడా వేతనాలు పెంచలేదని తక్షణమే వేతనాలు పెంచాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సిఐటియు ఆధ్వర్యంలో కరకగూడెం ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు కొమరం కాంతారావు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు తాటి లక్ష్మి ,రమాదేవిలు మాట్లాడారు. ప్రభుత్వం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్డుకి అదనపు బడ్జెట్ కేటాయించాలని లేదంటే కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రతి వర్కర్‌కి రెండు జతలు కాటన్ యూనిఫామ్ దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం చెల్లించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3 తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. తక్కువ వేతనాలు చెల్లించి ఎక్కువ గంటలు పని చేయించుకుంటున్నారని విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరాటం చేస్తామని తెలిపారు.అన్ని పాఠశాలల్లో వంట షెడ్లు నిర్మించాలని, వంట పాత్రలు సప్లై చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ నాయకులు, మంగమ్మ ,శ్యామల, శాంతమ్మ, భద్రకళ, రమణ, నరసమ్మ, వజ్జ మంగమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# సాటి మానవులకు ఉపకారము చేయడమే నిజమైన దైవభక్తి





జమాతే ఇస్లామి హింద్. షేఖ్ అబ్దుల్ బాసిత్

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)** – దైవం మనకు ఇచ్చిన ప్రతి దాన్ని మనం చుట్టూ ఉన్న పేదవారికి, అవసరార్థుల అవసరాలు తీర్చడానికి వినియోగించడమే నిజమైన దైవభక్తి అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్ రామవరం శాఖా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా పెనగడప మసీదు లో ఆయన మాట్లాడుతూ, “మానవసేవే మాధవసేవ” అని “నేల మీద ఉన్నవారిని సహాయం చేయండి, నింగిలో ఉన్నవాడు మీకు సహాయం చేస్తాడు”, అనాథల, వితంతువుల , నిరుపేద, నిస్సహాయుల సేవ పగలంతా ఉపవాసం, రేయంత ఆరాధన చేయడం, దైవ మార్గంలో ప్రాణాలు అర్పించిన వారితో సమానం అని “సాటి మానవుల సాధక బాధలు దూరం చేస్తే అల్లాహ్ మన కష్టాలు దూరం చేస్తాడు” అని ప్రవక్త ముహమ్మద్ (స) బోధనలను ఆచరించాలని కోరారు. సదఖ అంటే దానం డెబ్బై ఆపదలను దూరం చేస్తుందని ఉన్న దాంట్లో దగ్గరి బంధువులకు, నిరుపేదలకు సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు షమీం, మసీదు మౌలానా అమజ్జ్, మసీదు అధ్యక్షుడు రహీం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పూణెం రమేష్‌బాబు అరెస్టును చూపించిన ఇల్లందు పోలీసులు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – అజ్ఞాత దర కమాండర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన అజ్ఞాత దళ కమాండర్ పూణెం రమేష్ బాబు అలియాస్ రమేష్, అలియాస్ వినోద్ ను శుక్రవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఇల్లందు డిఎస్పి చంద్రభాను చెప్పారు. రమేష్ బాబు ఇల్లందు మండలం,ఎల్లా పురం గ్రామానికి చెందిన వ్యక్తిని, ఆయన 2013 నుండి అజ్ఞాత దళంలో తిరుగుతున్నాడని, గతంలో ఇతనిపై వ్యాపారస్తులను బెదిరించిన కేసులు, ఫారెస్ట్ ఆఫీసర్లను బెదిరించిన ఆరు కేసులు ఉన్నాయని తెలిపారు. అయితే అజ్ఞాతంలో పనిచేస్తున్న దళ సభ్యులు, నాయకులు స్వచ్ఛందంగా తమంతట తాముగా జనజీవన స్రవంతిలో కలవాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్‌శాఖ నుండి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవప్రదంగా తగిన పునరావాసం కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతూ అమాయకుల వద్ద నుండి చందాల రూపంలో దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని సూచించారు. వీరి బెదిరింపులకు భయపడకుండా ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా జన జీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు. అమాయక ఆదివాసి ప్రజలను, వ్యాపారస్తులను,కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా అజ్ఞాత దళ నాయకులమని చెప్పి డబ్బులు వసూలు చేసినా, బెదిరించినా పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

# పేకాటరాయిళ్ళ అరెస్ట్



పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)- మండల పరిధిలోని తోగూడెం గ్రామంలో పేకాట స్థావరం పై జిల్లా టాస్ ఫోర్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎనిమిది మంది పేకాటరాయిళ్ళ ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 32 వేలు నగదు, ఆరు సెల్ ఫోన్లు,స్వాధీనం చేసుకొని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పనిచేయాలి







డిఎస్పి షేక్ అబ్దుల్‌రెహమాన్

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరిని ఉపేక్షించకూడదని డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ స్పష్టమైన ఆదేశాలు చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం సాయంత్రం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఎస్‌హెచ్‌ఒ శివప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆయనకు స్వాగతం పలికారు. కవాతు నిర్వహించి సిబ్బంది పరిష్యయ్య కార్యక్రమం కొనసాగించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను ఆయన నిశితంగా పరిశీలించారు పోలీస్ స్టేషన్లో ఆహ్లాదకరమైన వాతావరణ పరిస్థితులను ఇంకా మెరుగుపరచాలని సూచించారు. స్టేషన్లోని కేసులకు సంబంధించిన అధికారులను పరిశీలించారు. సిబ్బంది అధికారులతో సమన్వయంగా ఉంటూ స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించడంలో భాగస్వామ్యం అందించాలని సూచించారు. పెండింగ్ కేసులను కోర్టు కేసులను సత్వరంగా పరిష్కరించడంలో సమన్వయం పాటించాలన్నారు. ప్రధానంగా శాంతి భద్రతల విషయంలో పకడ్బందీ తనిఖీలు కొనసాగించాలని ఆదేశించారు.

# కేసిఆర్ ఇచ్చిన స్ఫూర్తితో... తెలంగాణ సాధనలో అడుగు..

**సింగరేణిలో ఆంధ్రా వాళ్ల పెత్తనం భరించాం...**

**స్కాంల కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి..**

**కేసిఆర్ నాయకత్వంలోనే బంగారు తెలంగాణ నిర్మాణం**

**టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కేసిఆర్ ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణ సాధనలో అడుగులు వేశామని, సింగరేణిలో ఆంధ్రా వాళ్ల పెత్తనం భరించామని, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని చూస్తున్న తరుణంలో ఆంధ్రా వాళ్ల దాడులు చేశారని, స్కాం ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని, కేసిఆర్ నాయకత్వంలోనే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమని టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, దిక్షా దివస్ ఇన్చార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, దింఎఇగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగిగా ఉద్యమానికి వెనుక నుండి ప్రోత్సాహం ఇచ్చేవాడినని, సింగరేణిలో ఆంధ్రా వాళ్లకు మంచి పోస్టులు వెట్టిచాకిరి పనుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిని ఉంచే వారన్నారు. 2003లో టిబిజికెఎస్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాడు జరిగిన ఎన్నికల్లో 9 వేల ఓట్లు సాధించడం జరిగిందని, 2004లో సొసైటీ ఎన్నికల్లో ఆవునూరి సంజీవరావు గెలవడం జరిగిందని గుర్తు చేశారు. పదిహేను ఏండ్ల కిందట నవంబర్29న సిద్దిపేటలో ధర్నా చేపట్టి అరెస్టు చేసి ఖమ్మం తీసుకొస్తే వెళ్లి కలిశామని, తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అని సాగిన పోరాటంలో కేసిఆర్ ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమంలో పాల్గొనడం జరిగిందన్నారు. సకలజనుల సమ్మెలో 38 రోజులు పాటు కార్మికులు 10మంది మాత్రమే పాల్గొనేవాళ్లమని, మమ్మల్ని చూసి హేళన చేసే వారని, అనంతరం ఇతర కార్మికులు సైతం పాల్గొని తెలంగాణ సాధనలో భాగస్వాములయ్యారని తెలిపారు. తెలంగాణ సాధనతో పాటు బంగారు భవిష్యత్తు నిర్మించుకున్నామని, మాటల గారడీతో పాలన చేపట్టిన కాంగ్రెస్ స్కాంలు, దందాలు చందాలకు మారుపేరుగా నిలిచిందని, మళ్లీ కేసిఆర్ సిఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని కాపు కృష్ణ పేర్కొన్నారు.

# దేశానికి ఎర్రజెండానే ప్రత్యామ్నాయం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాకపోతే పోరాటాలకు సిద్ధం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**









సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సుజాత నగర్ మండల మహాసభలు స్థానిక వేపల గడ్డ గ్రామంలో సీతారాం ఏచూరి నగర్ గుగులోత్ ధర్మ ప్రాంగణంలో నిర్వహించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడుతూ దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా పునాదిని విస్తరింపజేసేలా, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా పార్టీ నిర్మాణం పటిష్టం చేయడానికి అన్ని స్థాయిల్లో కార్యకర్తలు పని చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో పాలన సాగిస్తున్నాయన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ తదితర హిందూ మతోన్మాద శక్తులు వామపక్ష నాయకుల పైన, ప్రజాతంత్ర వాదుల పైన దాడులు చేస్తున్నారని ఈ తరుణంలో వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టే విధంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రభుత్వమనీ, కార్పొరేట్లకు పన్ను మినహాయింపులిస్తూ, పేదల నుండి పెద్ద మొత్తంలో పనులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదానీని కాపాడటం కోసం మోడీ ఉవ్విళ్లూరుతున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో, నిత్యవసర వస్తువుల ధరలు, ఇంధన ధరలు పెరిగిపోతున్నాయని, నిరుద్యోగం,పేదరికం, అవినీతి, దోపిడీ, పీడన, అసమానతలు తీవ్రంగా పెరిగిపోతున్నాయన్నారు. పేదలు, అభివృద్ధికి అత్యంత దూరంగా ఉన్న దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన సామాజిక తరగతులకు చేస్తున్న అన్యాయం, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ సంపద, వనరులను దోచిపెడుతున్న తీరును ఎండగట్టారు. గడిచిన పదేళ్ల కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీచేసేందుకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. అసమానతల్లేని అభివృద్ధి కోసం దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఉద్యమిస్తోందని ,కేంద్రంలో బిజెపి ఇచ్చిన వాగ్దానాలేవీ అమలు చేయడం లేదని, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ విద్యను అందుబాటులోకి తీసుకు రాకుండా, ఎన్ఇపి పేరుతో కేంద్రం పేదలకు విద్యను దూరం చేయాలని చూస్తోందని విమర్శించారు. మరోవైపు ఉపాధి హామీ నిధుల్లో కోత విధిస్తూ నిర్వీర్యానికి కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారంటీల పేరుతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలం లేని పేదలందరికీ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి వీర్ల రమేష్, నాయకులు ముదిగొండ రాంబాబు, నాగేశ్వరరావు, యాసా నరేష్, వెంకటరత్నం, కాట్రాల తిరుపతిరావు, నర్రా శివరామకృష్ణ, బచ్చలికూర శ్రీను, చప్పిడి వెంకటేశ్వర్లు, కుమారి, శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం (సూర్య బ్యూరో): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కల్గుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తెలంగాణ స్టేట్ ఫుట్ బాల్ సబ్ జూనియర్, సీనియర్ బాలికల పోటీలలో పాల్గొన్న మెడల్ విజేతలకు శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. 40 ట్రాక్ సూట్స్ లను క్రీడాకారులకు అందజేశారు. క్రీడల్లో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందించనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పిఇటి కె. ఆదర్శ్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతు సమస్యల పరిష్కారం

## -పిఎసిఎస్ చైర్మన్ కృష్ణ



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- గత ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలు పరిష్కారం కాక విసిగి వేసారి పోయారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రైతుల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ అన్నారు. శుక్రవారం గోవింద్ సెంటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణ మాట్లాడారు. సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమ ఉద్దేశాన్ని తెలియజేస్తూ రైతులకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో భాగంగా రైతు రుణమాఫీ ఇల్లందు నియోజకవర్గంలో దాదాపుగా కోటిన్నరపైగా లబ్ధి జరిగిందన్నారు. రైతులకు సన్నారకానికి కింటాకు రూ 500 లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతు పెట్టుబడి లో భాగంగా రైతులకు రూ 15వేలు, కౌలు రైతులకు రూ 12వేలు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు బీమా ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.



భారత రాష్ట్ర సమితి (BRS) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి ఆదేశం మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మన అందరి స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరాహారదీక్ష చేసి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లాలో " దీక్షా దివాస్" ను విజయవంతంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్, MLC తక్కెళ్ళపల్లి రవీందర్రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, MLC తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ రాష్ట్ర నాయకులు అనుగుల రాకేష్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మరియు అన్ని నియోజకవర్గాలనుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగింది.

# రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

## -టి.ఆర్.ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): రైతు భరోసా, రైతు రుణమాఫీని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి. పంటల బీమాను రైతులకు వర్తింపజేయాలని, ధాన్యం కొనుగోలు కోసం గిడ్డంగులను, మార్కెట్ యార్డులను సిద్ధం చేయాలని ఉచిత విద్యుత్తు కోసం రైతులకు సబ్సిడీ చెల్లింపు చేయాలని,రైతు భరోసా కింద పూర్తిస్థాయిలో రైతులకు నిధుల పంపిణీ చేయాలన్నారు .రైతు బీమా ప్రీమియం చెల్లింపు చేయాలని గత ఏసంగి ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాల న్నారు .రైతులకు వాగ్దానం చేసినట్లుగా ప్రతి రైతనుకు రెండు లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని,ఎకరాకు రెండు విడత లుగా 15000 వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. రైతన్నల సంక్షేమానికి, రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని, కౌలు రైతులను కూడా ఆదుకోవాలని, కౌలు రైతులకు కౌలు భద్రతా చట్టం తేవాలని, పోడు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయండి

## -వామపక్ష విద్యార్థి సంఘాలు





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన పేరిట ఏర్పడిన రేవంత్ సర్కార్ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులపై పడగ విప్పి తినే ఆహారంలో కనీస నాణ్యత ప్రమాణాలు చేపట్టకుండా వారి ప్రాణాలతో చెలగాటమాడుతుందని నూతన ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే అనేకమంది విద్యార్థులు మరణించారు మరెందరో విద్యార్థులు అనారోగ్య పాలయ్యారని వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి స్థానిక సుందరయ్య భవనంఎస్ఎఫ్ఐ క్యాంపులో జరిగిన విద్యార్థి సంఘాల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు క్రాంతి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ లు మాట్లాడుతూ, నేడుతెలంగాణ వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల బంద్ ను జయప్రదం చేయాలని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

## -ప్రాణం విలువ వెలకట్టలేనిది,-వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

## -రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు



వైరా టౌన్(సూర్య న్యూస్):- ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని రింగు రోడ్డు సెంటర్ నందు డ్రంకన్ డ్రైవ్ టెస్ట్ లు వైరా ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని. ఈ ఘటనలో ఎవరైనా మృతి చెందినట్లయితే మీకోసం ఎదురు చూసే కుటుంబాలు రోడ్డున పడటం జరుగుతుందని వైరా ఎస్సై పేర్కొన్నారు. అంతేకాకుండా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని వెల్లడించారు.అంతేకాకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన వారి పైన కూడా కేసు నమోదు చేపడుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు అందరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని. వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని వారు వెల్లడించారు.

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహణ

## - విజేతలను ప్రకటించిన ఎంఈఓ జుంకి లాల్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం(టీఎంఎఫ్)ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు.టాలెంట్ టెస్ట్ పరీక్ష సంబంధించిన ప్రశ్న పత్రాలను మండల విద్యాధికారి బి జుంకీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య లు ఆవిష్కరించారు. మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. అనంతరం ఎంఈఓ విజేతలను ప్రకటించారు. ఇంగ్లీష్ మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు విద్యార్థి ఎన్ నిశాంత్ ప్రథమ స్థానంలో, ద్వితీయ స్థానంలో పడమటి నరసాపురం విద్యార్థి ఏ బాలాజీ, తృతీయ స్థానంలో సిహెచ్ వార్షేయ ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియంలో మొదటి నాలుగు స్థానాలు ఓ శ్రావణి జెడ్ పి హెచ్ ఎస్ గుండెపూడి,డి గౌరీ పాపకొల్లు,బి స్రవంతి గుండెపుడి,ఎం లోకేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విజేతలుగా నిలిచిన వారికి జిల్లా స్థాయిలో డిసెంబర్ 11న కొత్తగూడెంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుందని ఎంఈఓ జుంకీలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా గణిత ఫోరం ట్రెజరర్ లింగయ్య, మండల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పురుషోత్తం, జి వెంకటేశ్వర్ రావు, రమేష్, పాల్గొన్నారు.

# త్యాగాల గని - పోరాటాల ముద్దుబిడ్డ



-పోటు ప్రసాద్ అజరామరుడు
- అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదం
-ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్ఫూర్తి
-ఇబ్బందులకు ఎదురెల్లిన దిశాలి
-ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు
-పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు
-విలపించిన అజయ్, పాకాలపాటి, సహా వక్తలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**

త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యా లయంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదం గా పోటు ప్రసాద్ నిలిచారని కమ్యూనిస్టు ఎలా ఉండా లో, ఎలా పనిచేయాలో ప్రసాద్ అలా పనిచేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం నిస్సేజంలో ఉన్నప్పుడు ఒక స్ఫూర్తిని రగిల్చిన అమరుడు ప్రసాద్ అన్నారు. చాలా మంది కమ్యూనిస్టుగా జీవించాలని ఆశపడేలా, తాపత్రయపడేలా ప్రసాద్ జీవితం సాగి ందని కూనంనేని తెలిపారు. ఇబ్బందులకు ఎదురె ళ్లడమే ఆ కుటుంబానికి తెలుసని ఒక సంపన్న కుటుంబంలో జన్మించి పేదల కోసం అష్ట కష్టాలు





పడిన ఒక త్యాగమయ కుటుంబం పోటు ప్రసాద్ దన్నారు. నాయనమ్మ ఎర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పోరాట వారసుడిగా పోటు ప్రసాద్ విద్యార్థి, ట్రేడ్ యూనియన్ రంగాలలో పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఏ పని అప్పగించినా పట్టుదలతో, కసి తో పనిచేసి విజయాన్ని సాధించే వాడని సమకాలిన రాజకీయా లలో సైద్ధాంతిక అవగాహన కలిగి సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన అతి కొద్ది మందిలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. నాటి విద్యార్థి ఉద్యమం నుండినుంచి విద్యుత్ ఉద్యమం, ఇందిరా పార్కు స్వాధీన ఉద్యమం వరకు పోరాటంలో ముందు నిలిచేవారని లాఠీ దెబ్బలైనా తిన్నాడు కాని వెనుతిరగలేదని కూనంనేని తెలిపారు. 2007లో భూ పోరాటాల సందర్భంగాఖమ్మంజిల్లాలో ప్రసాద్ నిర్వహించిన పాత్ర చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ప్రసాద్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని కాని ప్రసాద్ వేసిన పాదులు పెరిగి వికాసిస్తుండడంతో కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా చేసినందుకు సంతోషం కలుగుతుందన్నారు. ప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని కూనంనేని పిలుపునిచ్చారు.




**మమత సంస్థలకు అంకురార్పణ చేసిన పోటు: పువ్వాడ అజయ్**

దినదిన ప్రవర్ధమానమై దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సంస్థలుగా కీర్తి గడించిన మమత సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ చేసినవాడు పోటు ప్రసాద్ అని రాష్ట్ర మాజీ మంత్రి పోటు ప్రసాద్ స్నేహితుడు పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. తన సోదరుడు ఉదయ్కుమార్, పోటు ప్రసాద్లు కలిసి ప్రతిభ ప్రజ్ఞ కళాశాలలను స్థాపించా రని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ మా సోదరుడు ఉదయ్కుమార్ మాకెం తో పోటు ప్రసాద్ కూడా అంతేనని తెలిపారు. 42 సంవత్సరాలుగా ఒక జట్టుగా పనిచేశామని మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావు ప్రసాద్ మరణం తట్టుకోలేక తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని అది ప్రసాద్ మా కుటుంబానికి ఉన్న అనుబంధమన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమంపై అవగాహన కలిగిన పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ సారధ్య బాధ్యతలు తీసుకున్నప్పుడు తామెంతో గర్వపడ్డామని సంతోషంతో ఇక కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం తథ్యమనుకుంటున్న సమయంలో ఆయన మరణం అత్యంత బాధాకరమ న్నారు. ప్రసాద్ను మననం చేసుకుంటూ అజయ్కు మార్ వేదికపైనే బోరున విలపించారు. Gపోటు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామని, ఉద్యమా నికి తమ నిరంతర




సహకారం కొనసాగుతుందని అజయ్కుమార్ తెలిపారు.

**సంపూర్ణ కమ్యూనిస్టు ప్రసాద్ : తమ్మినేని**

విద్యార్థి ఉద్యమం నుంచి నిన్న మొన్నటి వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించిన పోటు ప్రసాద్ జీవితాన్ని పరిశీలిస్తే ఆయన ఒక సంపూర్ణ మానవుడని అన్నింటికి మించి సంపూర్ణ కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కష్ట కాలంలో కమ్యూనిస్టుకు దన్నుగా నిలిచి ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన వ్యక్తులలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. పోటు ప్రసాద్ సంతాప సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలహీన పడు తున్న ప్రస్తుత పరిస్థితుల్లోనే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. ఒక పక్క బలహీనపడుతూ మరో పక్క అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ లాంటి వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. కమ్యూనిస్టుల ఎజెండా లేని దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమే అవుతుందని ఆయన తెలిపారు. సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన గొప్ప మానవతా వాది పోటు ప్రసాద్ అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు.

**ప్రసాద్ అనుబంధం మరువలేనిది పాయం**

# సమరశీలానికి అరుణాంజలి

-కడపటి వీడ్కోలుకు కదిలొచ్చిన జనం
-అశ్రునయనాల మధ్య పోటు ప్రసాద్ అంతిమ యాత్ర
-అమర్ హై నినాదాల మధ్య మమత వైద్య కళాశాలకు పార్థివ దేహం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

కడ వరకు కమ్యూనిస్టుగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చి కమ్యూనిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ఆశలు రేపిన సమరసేనాని పోటు ప్రసాద్కు ఘనంగా నివాళులర్పించారు. ఆయనకు కడపటి వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కమ్యూనిస్టు శ్రేణులు, వామపక్ష అభిమానులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు కదిలొచ్చారు. అమర్ హై పోటు ప్రసాద్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. పోటు ప్రసాద్ తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేసుకుంటూ కళ్లు చెమరుస్తుంటే అరుణ పతాకం చేబూని అడుగులేశారు. బుధవారం మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ నుంచి ప్రారంభమైంది. ప్రజల సందర్శనార్థం పార్థివ దేహన్ని పార్టీ కార్యాలయానికి తరలించిన నేతలు సంతాప సభ అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. పోటు ప్రసాద్ 64 సంవత్సరాల వయస్సుకు సంకేతంగా 64 అరుణపతాకాలను చేబూనిన యువ దళం ముందు నడవగా ఆ తర్వాత డప్పు దళం, పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు ర్యాలీగా కదిలారు. బైపాస్ రోడ్డు, ఆర్టివో కార్యాలయం, గట్టయ్య సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటి హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా ర్యాలీ మమత మెడికల్ కళాశాలకు చేరుకుంది. దారి పొడవునా జనం ప్రసాద్కు నివాళులర్పించారు. సమకాలిన రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటి ఖమ్మంజిల్లా రాజకీయాలలోనూ





ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ యవనిక పైన తనదైన ముద్రవేసిన పోటు ప్రసాద్కు ఘనమైన వీడ్కోలు లభించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ నేత మరణానికి జనం ఇంతగా స్పందించలేదంటే అతిశయోక్తి కాదు. విద్యార్థి ఉద్యమం నుంచి ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆయన బంధం, త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన కుటుంబం వెరసి ప్రసాద్ను ఉద్యమ పదంలో ఒక వేగుచుక్కలా నిలిపింది. బరువెక్కిన హృదయాలు అమర్ హై నినాదాలతో ముందుకు సాగాయి. ప్రసాద్ కోరిక మేరకు కుటుంబ సభ్యులు 1/2ఆయన పార్థివ దేహన్ని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు. మమత వైద్య విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యుల నుంచి అశ్రునయనాల మధ్య స్వాధీనపర్చుకున్నారు. మమత సంస్థలకు అంకురార్పణ చేసిన వారిలో పోటు ప్రసాద్ ఒకరని పోటు ప్రసాద్, పువ్వాడ ఉదయ్ కుమార్ బంధాన్ని జయశ్రీ గుర్తు చేసుకున్నారు. ఉదయ్, ప్రసాద్ అనుబంధాలకు గుర్తుగా ఉదయ్ చిత్ర పటం సాక్షిగా ప్రసాద్ పార్థివ దేహన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కొరకు అప్పగించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, పోటు ప్రసాద్కు అత్యంత ఆప్తులుగా ఉన్న దండి సురేష్, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, గోవిందరావు, పలువురు యువ నేతలు ఆయన పార్థివ దేహన్ని మోశారు. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ అగ్రభాగాన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు, కుమారుడు సాత్విక్, తల్లి సక్కుబాయి, సతీమణి నిర్మల, సోదరి, సోదరులు పాల్గొన్నారు. 2/3పోటు ప్రసాద్ తో తన అనుబంధం మరువలేనిదని

ఉద్యమ ప్రవంతిలోకి తనను తీసుకు రావడంలో ఆయన అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సంతాప సభలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పోటు ప్రసాద్ తన అనుబంధం కొనసాగుతుందని నిజాయితీకి నిలువుటద్దమన్నారు. కార్యశీలత, ప్రణాళిక తదితర విషయాలు ప్రతి ఒక్కరూ పోటు ప్రసాద్ నుంచి నేర్చుకోవాలని పాయం సూచించారు. ఆయన మరణం సమకాలిన రాజకీయాలకు తీరని లోటని పాయం నివాళులర్పించారు.

**నిబద్ధత గల కమ్యూనిస్టు : మువ్వా**

పోటు ప్రసాద్ అత్యంత నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని కడ వరకు సత్యశీలతతో జీవించారని నీటి పారుదల, అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు తెలిపారు. పోటు ప్రసాద్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీపరుడిగా, కార్యదర్శుడిగా పోటు ప్రసాద్ పేరొందారని విజయ్బాబు తెలిపారు. ఆయన మరణం ఖమ్మంజిల్లా రాజకీయాలకు ప్రత్యేకించి పేదల పోరాటాలకు తీరని లోటన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టిడిపి జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎంఎల్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి ఎస్కో సాబీర్పాషా, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, పలు జిల్లాల కార్యదర్శులు, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రసాద్ తనయుడు సాత్విక్, సోదరి పోటు కళావతి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ బాధ్యులు రామకృష్ణ, పుట్టా లక్ష్మణ్, ఆరికె తదితరులు ప్రసంగించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**-టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోదా వెంకట నాగమల్లేశ్వరరావు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యా యులదేనని, నూతన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన తర్వాత కూడా విద్యార్థుల సంఖ్య తగ్గటం బాధాకరమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోదా వెంకట నాగమల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణమండపంలో టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానే బలోపేతం చేసి, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తామని పదే పదే చెబుతుందన్నారు. కానీ ఉపాధ్యాయులు దీర్ఘకాలకంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన అమలు చేస్తున్న తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించడం బాధాకరమన్నారు. ఒకవైపు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాలు పోరాటం చేస్తుంటే, యుపిఎస్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించడం దారుణం అన్నారు. ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొంత సానుకూల కంగా ఉందన్నారు. కెసిఆర్ ఉపాధ్యాయ సంఘాలతో ఏనాడు చర్చలు జరపలేదన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడంగానే ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉపాధ్యాయులపై పని భారం పెరుగుతుందని, దీనివలన విద్యా బోధనపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త ప్రభు త్వం ఏర్పడిన తర్వాత నేరుగా ముఖ్యమంత్రి ఎనువ ఏల రేవంత్ రెడ్డితో అలుగుబెల్లి నర్సిరెడ్డి అనేక దపాలు చర్చలు జరిపి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. పాఠశాలల్లో మధ్యా హ్న భోజన విషయంపై ప్రతి ఉపాధ్యాయుడు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కోరారు. పెరుగుతున్న ధరలకు




అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి డిఏ పెంచవలసి ఉందని, కానీ ఈ ప్రభుత్వం కూడా పెంచడం లేదన్నారు. రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు.

**ప్రతి ఉపాధ్యాయుడు సామాజిక స్పృహ కలిగి ఉండాలి: ఎంఈఓ దామాల పుల్లయ్య**

ప్రతి ఉపాధ్యాయుడు సామాజిక స్పృహ కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. ఉపాధ్యాయులు విద్యాబోధన ద్వారా విద్యా ర్థులకు భవిష్యత్తు బాట వేయాలన్నారు. విద్యార్థుల సామర్థ్యం పెంపుకు ఉపా ధ్యాయులు కృషి చేయాలన్నారు. సబ్జెక్ట్ ఆధారంగా విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల స్థాయిని గుర్తించి అందుకు అనుగుణంగా విద్యా బోధన చేయాలని కోరారు. పాఠశాలలో ప్రతిరోజు బియ్యాన్ని, కూరగాయలను, భోజనాన్ని ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు టీమ్లుగా వేసుకొని పరిశీలన చేయాలన్నారు. పాఠశాలలో పరిసర ప్రాంతాలతో పాటు వంట చేసే స్థలాన్ని కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన విషయంపై ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఈ విషయంపై చాలా సీరియస్ ఉందన్నారు. ఈ మహాసభలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు సీనియర్ నాయకులు సద్దా బాబు, కూచిపూడి లక్ష్మణరావు, అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా గార్లపాటి చిన్న రంగారావు మండల ప్రధాన కార్యదర్శిగా గుగులోతు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండలంలోని ముచ్చర్ల కొత్త లింగాల గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళ శక్తి యూనిట్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. కారేపల్లి మండల పర్యటనకు వెళుతూ మార్గమధ్యలో ముచ్చర్ల ,కొత్త లింగాలలో ఏర్పాటుచేసిన బట్టల షాపులు పండ్ల దుకాణాలు, నూడుల్స్ తయారీ నాటు కోళ్ల పెంపకం యూనిట్ లను పరిశీలించి వారితో మాట్లాడారు. యూనిట్లు మహిళలు మంచిగా నడిపిస్తున్నారని అన్నారు. మరిన్ని రకాల వ్యాపార యూనిట్లు గ్రామాల్లో నెలకొల్పి మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళలు ఈ మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధి చెందాలని కోరారు. ఆమె వెంట వెలుగు ఎపిఎం కట్టా సురేంద్రబాబు, సీసీలు వీరభద్రం, ప్రసాద్ డ్వాక్రా మహిళలు, లీడర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జంపా నాయక్ వినతి పత్రం

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

నవంబర్ 29 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్టి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జంప నాయక్ భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలలో వున్న ఏజెన్సీ మండలాలు షెడ్యూల్డ్ ప్రాంతం పీసా చట్టం అమలులో వున్నది ఐదు ఎకరాల నుండి పది ఎకరాల విస్తీర్ణంలో ప్రత్తి కొనుగోలు తాత్కాలిక కేంద్రంగా గిరిజనేతరులు సిండికేట్ ఏర్పాటుయై ఎలాంటి అర్హత ప్రమాణాలు లేనప్పటికీ చట్టానికి వ్యతిరేకంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు చుట్టూ ప్రక్కల గ్రామాలూ ఏజెన్సీ ప్రాంతాల గిరిజన రైతు వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు దళారీ వ్యవస్థ పై పీసా యాక్టు చట్ట ప్రకారము శాఖపరమైన చర్యలు గురించి తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చట్టం 1966 సెక్షన్ 7 (1-ఏ) ప్రకారం భద్రాద్రి జిల్లాలో గిరిజనేతరులు లైసెన్స్ పొంది వుంటే ఏజెన్సీ ప్రాంతంలో వర్తించదు గిరిజనేతరులు లైసెన్స్ పొంది ఉంటె ఆ లైసెన్సు రద్దు చేయాలి ఏజెన్సీ చట్టాలు 1/59 ఆర్/డబ్ల్యూ 1/70 చట్టం 1996 పీసా చట్టం ప్రకారం కొనుగోలు అమ్మకాలు వ్యాపారం గిరిజనులే వ్యాపారం చేయాలనీ చట్టం చెప్పింది భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలో సీసీఐ అధికారులు రైతులు పండించిన పత్తి పంటను తేమ శాతం ఉందని చూపెడుతూ ఈ పత్తిని మేము కొనుగోలు చేయమని చెపుతు తక్కువ ధరలకు అమ్మేలాగా జిన్నింగ్ మిల్లు యజమాలను తక్కువ ధరలకు కొనేలాగా సీసీఐ అధికారులు వ్యవరిస్తున్నారు తక్కువ ధరకు కోన్న మిల్లు యజమానులు ఆ పత్తిని సిసిఐ కేంద్రం అధికారులు 7521 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు అమాయక రైతులను మోసం చేస్తూ జిన్నింగ్ మిల్లుల యజమానులు ఇచ్చే కాసులకు ఆశపడి సిసిఐ కేంద్ర అధికారులు చేసే మోసం పై సమగ్ర విచారణ జరిపించాలి జిన్నింగ్ మిల్లుల యజమానులు దగ్గర నుండి పత్తి రైతులే అమ్మినట్టు సిసిఐ అధికారులు చూపెడుతున్నారు రైతులు తెచ్చే పత్తిని తేమ శాతం తక్కువ ఉన్నప్పటికీ సీసీఐ కేంద్రంలో అధికారులు తేమ శాతం ఉందని చూపెడుతూ అంతర్యం ఏమిటిపత్తి కొనుగోలు ప్రైవేట్ తాత్కాలిక కేంద్రంగా మండలాలలో దళారులు సిండికేట్ గా ఏర్పాటయ్యి రైతుల దగ్గర నుండి కొనుగోలు తక్కువ ధరలకు పత్తి కొనుగోలు చేస్తున్నారు.వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోలు జరగనీయకుండా అధికారులే పత్తి కొనుగోలు దళారులతో ఒప్పందం కుదిరించుకొని మార్కెట్ యార్డ్ లలో కొనుగోలు జరపాల్సింది ఉండగా మండలాలలోనే దళార్లు కొనుగోలు చేసే లాగా అధికారులు సహకరిస్తున్నారు ప్రభుత్వమే కోట్ల రూపాయలతో మార్కెట్ లో గోడౌన్ ఏర్పాటు చేశారు ఏ రైతు నష్టపోవద్దని రైతులను కాపాడుకోవాలని కొనుగోలు అమ్మకాలు మార్కెట్ యార్డ్ లోనే జరపాలని ప్రభుత్వం కోట్ల నిధులను ఖర్చు పెడుతూ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేస్తే వ్యవసాయ మార్కెట్ అధికారులు దళారుల ఇచ్చే కాసులకు ఆశపడి మార్కెట్ యార్డుకు రాకుండా వ్యవరిస్తున్నారు వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.పత్తి కొనుగోలు ప్రైవేట్ యార్డ్ లను లేకుండా చేయాలి దళార్లు పై చర్యలు తీసుకోవాలి మార్కెట్ యార్డులో రైతుల పత్తి కొనుగోలు జరిపించాలిభద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలలో వున్న ఏజెన్సీ మండలాలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ భద్రాచలం పరిధిలో దుమ్ముగూడెం చర్ల మార్కెట్ యార్డ్ పరిధిలో వెంకటాపురం %-% వాజేడు మండలాలు కలవు బూర్గంపాడు మార్కెట్ యార్డు పరిధిలో అశ్వాపురం మణుగూరు పినపాక కరకగూడెం మండలాలు కలవు కొత్తగూడెం మార్కెట్ యార్డు పరిదిలో లక్ష్మిదెవిపల్లి పాల్వంచ చుంచుపల్లి సుజాతనగర్ చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి ఇల్లందు మార్కెట్ యార్డు పరిధిలో టేకులపల్లి కామేపల్లి బయ్యారం గార్ల గుండాల ఆళ్లపల్లి మండలాలు కలవు దమ్మపేట మార్కెట్ యార్డు పరిధిలో అశ్వారావుపేట ముల్కపల్లి ఏన్కూర్ మార్కెట్ యార్డు పరిధిలో జూలూరుపాడు మండలం మండలాల కేంద్రంగా ప్రత్తి కొనుగోలు తాత్కాలిక కేంద్రాలు ఏర్పాటు చేసుకు న్నారుగిరిజనేతరులు దళారీ వ్యవస్థగా మారి సిండికేట్ గా ఏర్పాటు అయ్యారు చుట్టూ ప్రక్కల మండలాల గ్రామాల పత్తి కౌంటర్ లు ఏర్పాటు చేసుకొని ఇంటి ఇంటికి పోయి అమాయక రైతుల దగ్గర నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ ఒక బస్తా నుండి తరుగు 5 కేజీలు తీస్తూ వెయిట్ బ్రిడ్జి కాటాలో యజమానితో ఒప్పందం కుదుర్చుకున్న దళారుల సిండికేట్ వెయిట్



బ్రిడ్జి సెట్టింగ్ చేస్తూ అధిక బరువును తక్కువగా చూపి ప్రత్తిని కొనుగోలు చేస్తున్నారు దీని వల్ల రైతులు నష్టం అయి చాలా మంది రైతులు ఆత్మహత్యలు జరిగిన ఘటనలు కూడా వున్నాయి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ 2024-25 సం!! కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఆదేశాల మేరకు కొనుగోలు రేటు పత్తి పొడుగు రకం పింజా రూ.7521/- ప్రత్తి మధ్య రకం పింజ రూ.7121/- నిర్ణయించారు కాని పత్తి కొనుగోలుగా జూలూరుపాడు మండలం కేంద్రంగా దళారీ వ్యవస్థ సిండికేట్ గా ఏర్పాటై ప్రభుత్వం ప్రకటించిన ధరకు కాకుండా తక్కువ ధరకు కొనుగోలు చేసి తాత్కాలిక కేంద్రంగా అనుమతి లేనప్పటికీ కొనసాగించడంలో అంతర్యమేమిటి తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చట్టం 1966 సెక్షన్ 7 (1-ఏ) ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గిరిజనేతరులు లైసెన్స్ పొంది వుంటే ఏజెన్సీ ప్రాంతంలో వర్తించదు ఏజన్సీ చట్టాలైన 1996 పీసా చట్టం ప్రకారం గిరిజనేతరులకు లైసెన్స్ పొందే అర్హత లేదని చట్టం చెబుతుంది ఏ వ్యాపారం చేయలన్న లైసెన్స్ పొందాలన్న గిరిజనులకు మాత్రమే వర్తిస్తుంది .భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్డ్ ఆర్టికల్ 244(1) భూ బదలాయింపు నిషేద చట్టం 1/59 ఆర్/డబ్ల్యూ 1/70 చట్టం పీసా చట్టం ప్రకారం కొనుగోలు %-% అమ్మకాలు గిరిజనులకు మాత్రమే వర్తిస్తుందని చట్టం చెబుతుంది జూలూరుపాడు కేంద్రంగా పత్తి కొనుగోలు చేస్తున్న గిరిజనేతరులు దళారీ వ్యవస్థ సిండికేట్ గా తయారై అమాయక గిరిజన రైతుల వద్ద తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసి మోసం చేస్తున్న దళారీ వ్యవస్థ పై క్రిమినల్ పరమైన చర్యలు తీసుకోవాలి సుజాతనగర్ మండలంలో రెండు తాత్కాలిక పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి సిండికేట్ గా ఏర్పాటై పత్తి కొనుగోలులో ఒక బస్తాకు5 కేజీ తరగు మరియు వెయిట్ బ్రిడ్జి లో అధిక భరువును తక్కువ బరువుగా చూపిస్తూ రైతులకు మోసం చేస్తున్న దళారీగా మారిన వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోనగలరు రాష్ట్రంలో సిసిఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్రంగా ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కింటా పత్తి ధర రూ.13000/-కు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్యకు దరఖాస్తులు ఆహ్వానం

**-మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



2024 విద్యా సంవత్సరానికి (పాల్ సీజన్) కమీషనర్, మైనారిటీ సంక్షేమ శాఖ మైనారిటీ విద్యార్థులకు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు పార్శీలు ముఖ్యమంత్రి విదేశీ విద్యాపదకం (సి.ఎం ఓవర్సిస్ స్కాలర్షిప్ పదకం క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు ,పీజీ లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ (పీహెచ్డీ) చేయాలనుకునే వారు మాత్రమే అర్హులు అని తెలిపారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందగోరే విద్యార్థులు ఫాల్ సీజన్ -2024 (01.08.2024 నుండి 31.12.2024) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులు అని తెలిపారు. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్త్రిలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్, సౌత్ కొరియా దేశంలో అవకాశం ఉంటుందని అన్నారు. దరఖాస్తుకు కావాల్సిన దృవపత్రములుఎస్ఎస్సి,ఇంటర్, డిగ్రీ, పీజీ మార్కుల జాబితా,జీ.ఆర్. ఈ,జీ. మ్యాట్ పరీక్ష స్కోర్ కార్డ్,టోఫెల్, ఐ లెట్స్ పరీక్ష స్కోర్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం (మీసేవ),ఆదాయ ధ్రువీకరణ (మీసేవ) 5.00 లక్షలు మించరాదు.జనన ధ్రువీ కరణ (మీ-సేవా), ఆధార్ కార్డు,నివాస ధ్రువీకరణ (మీసేవ)పాస్ పోర్ట్ కాపీ,,విదేశీ విశ్వ విద్యాలయాలలో చేరినట్లు ధ్రువీకరణ (1-20),బ్యాంక్ పాస్ బుక్ జిరాక్సు కాపీ,ఫోటో స్కాన్ చేయాలి.పైన పేర్కొన్న అర్హతలు ఉన్న విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా తేది 01.12.2024 నుండి 31.12.2024 వరకు సాయంత్రం. 5.00 లోపు ఆన్ లైన్ వెబ్ సైట్ www.telanganaepass.cgg.gov.in, నందు దరఖాస్తు చేసుకోవాల్ని తెలిపారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులు తేది.10.01.2025 లోపు జిల్లామైనారిటీ సంక్షేమ కార్యాలయం, ఎస్-29, రెండవ ఫ్లోర్, ఐ.డి.ఓ.సి కాంప్లెక్స్, ఖమ్మం నందు సమర్పించాలని కోరారు.

# ఎన్డీ దళ కమాండర్ అరెస్టుకు ఎన్డీ నిరసన



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్29) సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళకమాండర్ పూనెం రమేష్ అక్రమ అరెస్టు నిరసిస్తూ ఎన్డీ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం పేరుపల్లిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పూనెం రమేష్ను వెంటనే కోర్టులో హాజరుపర్చాలని నినదించారు. ఈసందర్బంగా ఎన్డీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ మాటాడుతూ ఆదివాసీ, గిరిజన, పేదల హక్కుల కోసం 25 ఏండ్లుగా అజ్ఞాత జీవితం గడుపుతూ ఎన్డీ నాయకత్వంలో పూనెం రమేష్ అనేక పోరాటాలు నిర్వహించారన్నారు.దోపిడి వ్యతిరేకంగా అమాయక గిరిజనలు ఏకం చేశారని, పోడు భూములు గిరిజనులు దక్కటానికి నిర్భాంధాలను సైతం తట్టుకోని పేదల పక్షాన నిలిచారన్నారు. ప్రజా పక్ష పోరాట నేత పూనెం రమేష్ అరెస్టును ప్రజాస్వామ్య వాదులుఖండిరచాలని కోరారు. పూనెం రమేష్కు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో ఎన్డీ నాయకులు అలెం గురవయ్య,అలెం కోటయ్య, నాగేశ్వరరావు,లక్ష్మీనారాయణ, మంగమ్మ, రాములు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న చలో కలెక్టర్ ముట్టడి

**-రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవన భృతి ని అమలు చేయాలిని వినతి**

**-ఏ ఐ పీ కే ఎమ్ ఎస్ (AIPKMS).**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వ్యవసాయ కూలీలకు జీవన భృతి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ కే ఎమ్ ఎస్ (AIPKMS) డివిజన్ అధ్యక్షులు గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో 60 లక్షలకుపైగా వ్యవసాయ కూలీలు( వ్యవసాయం లో 55 శాతానికి పైగా) ఉన్నారు వ్యవసాయంలో యాంత్రాల వాడకం వల్ల వీరికి ఏడాది పొడవున వ్యవసాయ పనులు దొరకడం లేదు పనిదొరికిన దినాలలలో ఆదాయం తక్కువ గానే వస్తుంది దింతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని అన్నారు. కుటుంబ పోషణ భారంగా మారి కూలి వలసల వల్ల పిల్లలకు కనీస విద్యాఅందడం మృగ్యంగామారిందని అన్నారు. పుట్టిన పిల్లలు, 55 శాతం మహిళల్లో రక్త హీనతతో బాధపడుతున్నారు. వైద్యం, నిత్యవసర ఖర్చులు విపరీతంగా పెరిగినాయి గ్రామాల్లో పని దొరకక పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా వెళ్ళినా కూడ రోజు పని దొరకడం కష్టంగా ఉందని అన్నారు. నేటి ధరలకు కుటుంబం బ్రతకాలంటే నెలకు 26000/- రూ అవసరమని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.రాష్ట్రము లో కూలీలు బిక్షమెట్టుకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలిలను ఆడుకోవాలని ఆందోళనలు చేసిన సందర్భంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత నేటి తెలంగాణ ముఖ్యమంత్రి అయినా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో వ్యవసాయ కూలీలకు కార్మికుల సంవత్సరానికి 12000 వేల జీవనాభృతి అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చింది. కానీ 300 రోజులు గడుస్తున్నా ఇంకా కూలీల భృతి ఇవ్వడానికి చేతులు రావడం లేదని దుయ్య బట్టారు.జీవన భృతి అమలుకై డిసెంబర్2 న చలో కలెక్టర్ ముట్టడి తరలి రావాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు రెక్కలు తప్ప ఆస్తులు లేని కూలీలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతినా ఐడి కార్డులు ఇవ్వాలి. ఇతర రంగాలకార్మికులకు (బీడీ, గీత, చేనేత) ,ఇస్తున్నట్టు గా 2016/- జీవన భృతి అందించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఏ ఐ పి కే ఎమ్ ఎస్ నాయకులు కే వెంకటేష్ సున్నం కృష్ణ, సున్నం రాజారావు, కందిమల్ల ప్రసాద్ నెక్కొండ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వెయిట్లిఫ్టింగ్ పోటీలకు మోడల్ విద్యార్థులు ఎంపిక..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్29)స్కూల్ గేమ్ ఫెడరేషన్ జాతీయ స్థాయి వెయి ట్లిఫ్టింగ్ పోటీలకు కారేపల్లి మోడల్ స్కూల్కు చెందిన నల్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల ఇలియట్ ప్రేమ్కుమార్ తెలిపారు.68వ ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు.ఈ పోటీలలో కే.ప్రేమ్కుమార్, ఎస్.సాత్విక, బీ.పల్లవి, ఎం. భరత్ లు బంగారు పతాకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనరన్నారు. వీరితో పాటు 7గురు రజిత పతకాలు, 4గురు కంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# కొనుగోలు చేసిన ధాన్యం మిల్లుకు వెంటనే పంపాలి..

**-రైతుకు ధాన్యం పైకం వెంటనే అందాలి - అడిషనల్ కలెక్టర్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్29) మండలం ధాన్యం విక్రయించిన రైతుకు పైకం వెంటనే అందేలా ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ సూచిం చారు. శుక్రవారం సింగరేణిలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఖనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ఎంత ధాన్యం వచ్చింది, కొనుగోలు,మిల్లు సరఫరా వివరాలను ఐకేపి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వాహణ,ట్యాబ్ ఎంట్రీల పట్ల సంపత్రుప్తి వ్యక్తం చేశారు.రైతుకు ఎలాంటి ఇబ్బంది లేదని,నాణ్యత ప్రమాణాలతో ధాన్యం తీసుకవస్తే మద్దతు ధరతో పాటు,బోనస్ కూడా వెంటనే జమ అవుతుందన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన తనిఖీ కారేపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు.వంటలను పరిశీలించిన ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం తయారి, వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో రాజీ లేకుండా నాణ్యతతో విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీవో జీ.సురేందర్, ఎంఈవో జయరాజ్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్,డిప్యూటీ తహసీల్దార్ కే.లక్ష్మి, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, సీసీ చ్కైతన్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో,సంక్షేమ వసతి గృహాల్లో వసతులు కల్పించాలి..పీవైఎల్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్28) ప్రభుత్వ వసతి గృహాలలో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, పీడీఎస్యూ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి డిప్యూటీ తహసీల్దార్ కే.లక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. హాస్టల్స్లో కనీస వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. ఈసందర్బంగా పీవైఎల్ జిల్లా నాయకులు భూక్యా శివ మాట్లాడుతూ హాస్టల్స్లో వసతుల కల్పనలో పాలకులు చిత్తశుద్ధి లేదన్నారు. కారేపల్లిలోని బీసీ హాస్టల్ అద్దె భవనం అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 ఏండ్లుగా కారేపల్లిలో బీసీ హాస్టల్ అద్దె భవనంలోనే నడుస్తుందని దానికి పక్కా భవనం కట్టించాలని ధ్యేస పాలకులను లేక పోవటం విచారకరమన్నారు.

ప్రభుత్వ హాస్టల్స్పై పర్యవేక్షణ లేదని, మెనూ అమలు జరగటం లేదని విమర్శించారు. చలికాలం లో విద్యార్థులు దుప్పట్లు లేక ఇక్కట్లు పడుతున్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ప్రవీణ్, నాగరాజు, పవన్, విగ్నేష్, ఉదయ్ కిరణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మిడ్డే మిల్స్ ప్రారంభం



**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు జూనియర్ కాలేజీ విద్యార్థులకు కాలేజీ పూర్వ విద్యార్థులు, దాతలు, కాలేజీ సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన మిడ్ డే మిల్స్ శుక్రవారం పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ జూనియర్ కాలేజీ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు, దాతలు, మా కళాశాల సిబ్బంది సహకారతో మిడ్ డే మిల్స్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉన్నారు.

దాతల దాతృత్వంతో కొనసాగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తమ సహకారాలు అందించాలన్నారు. అదేవిధంగా కళాశాలకు 23 వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టం ను ఎన్నారై కరుణ శంకర్ రెడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘ అధ్యక్షురాలు డి ప్రమీల, మాజీ సర్పంచ్ జంగా పుల్లా రెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,భరత్ కాలేజీ డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు యన్నం సత్యనారాయణ రెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు సముద్రాల లక్ష్మీపతిరావు,పూర్వ విద్యార్థులు బండారు నరసింహారావు,యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి వెంకట రెడ్డి,జంగా గురునాథరెడ్డి, దాతలు కర్నాటి. వెంకట్రావమ్మ, కోనా. విజయ,కోనా. యోగేశ్వరరావు, దాచేపల్లి ముత్యాలు, గోల్డ్ స్పాట్ సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు జి రామారావు, తిరుపతి రెడ్డి, సర్వేశ్వరరావు రహీం విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

---

# వైద్య పరికరాల జాతీయ విధానం(ఎన్ ఎండీపీ) అమలుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంది..?

**-దిగుమతుల తగ్గింపునకు ఏదైనా కార్యాచరణ రూపొందించబడిందా..?**

**-ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల వివరాలేంటి..?**

**-లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నేషనల్ మెడికల్ డివైజెస్ పాలసీ (NMDP-2023) అమలు కోసం దేశంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతా కాల సమావేశాల సందర్భంగా.. సభలో ఆయన మాట్లాడుతూ.. దిగు మతులపై ఆధారపడటాన్ని 70 శాతానికి తగ్గించడానికి ఏదైనా ప్రణాళిక రూపొందించబడిందా..? అని.. అడిగారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. వైద్య పరికరాల జాతీయ విధాన అమలుకు చర్యలు తీసుకుంటున్నామని.. మంత్రిత్వ శాఖతోపాటు, ఫార్మాస్యూటికల్స్ విభాగంతో సమన్వయం చేసుకుంట ున్నామని తెలిపారు. నిర్దిష్ట వ్యూహాల అమలుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దిగుమతులను తగ్గించేందుకు.. దేశీయంగా వైద్య పరికరాల తయారీని కేంద్రం ప్రోత్సహిస్తోందని తెలిపారు. వైద్య పరికరాల దేశీయ తయారీ ప్రోత్సాహం ఇలా.. ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల గురించి.. ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నించడంతో.. కేంద్రమంత్రి వివరాలు ఇలా తెలిపారు. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ఫర్ ప్రమోటింగ్ డొమెస్టిక్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ మెడికల్ డివైసెస్ (PLI MD) పథకం ద్వారా దేశీయంగా తయారీని ప్రోత్సహిం చడం, వైద్య పరికరాల రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గం 20.03.2020న ప్రతిపాదనను ఆమోదించిందని, 2027-28 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం వ్యయం రూ. 3,420కోట్లుగా నిర్ణ యించినట్లు ప్రకటించారు .ఆయా కంపెనీలకు ప్రోత్సాహకాలు.. ఎంపిక చేసిన కంపెనీల నుంచి పెరుగుతున్న వైద్య పరికరాల అమ్మకాలపై 5 శాతం చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వివరించారు. ఈ పథకానికి 32 మంది దరఖాస్తుదారులు ఎంపిక య్యారని, సంబంధిత అమ్మకాలు సెప్టెంబర్ 2024 వరకు రూ. 8039.63 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్య పరికరాల పార్కుల ప్రమోషన్ కోసం పథకం వైద్య పరికరాల యూనిట్లకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు దక్కేలా.. 2020 మార్చి 20న "మెడికల్ డివైస్ పార్కుల ప్రమోషన్" పథకం ఆమోదించబడిందని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియా పటేల్.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కి తన జవాబు ద్వారా వివరించారు. రూ. 400 కోట్లతో 2025 వరకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకానికి 16 రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు రాగా.... ఇందులో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని వైద్య పరికరాల పార్కుల్లో ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం తెలిపిందని అన్నారు. తయారీ వ్యయం తగ్గించడానికి.. అలాగే పర్యావరణహితానికి కేంద్రం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

# వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం

**-మార్కెట్ అభివృద్ధి కొరకు రైతులు కృషి చేయాలి**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మార్కెట్ అభివృద్ధి కొరకు ప్రతి రైతు కలిసికట్టుగా కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ...రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులను అన్ని విధాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకుంటారని తెలియజేశారు. రైతులకు మద్దతు ధర కల్పించి బోనస్,రుణమాఫీ,రైతుబంధు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి కి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. నేడు. ది. 30. 11.2024న జరిగే రైతు పండగ సభలో ప్రతి రైతు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొనపర్తి సురేష్,కార్యదర్శి నాగేశ్వరి,ఎంపీడీవో. యం. యర్రయ్య,ఏడి. భుక్య సరిత,ఏవో. రాధ, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న ఖమ్మంలో రాజ్యాధికారం , మహిళా రిజర్వేషన్లపై సదస్సు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విరనారీమణుల ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రంలో రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు , బహుజన మహిళల కర్తవ్యంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్ష, కార్యదర్శులు భుక్యా ఉపేంద్ర బాయి , బి. త్రివేణి లు తెలిపారు . భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని కార్యక్రమంలో ఆదివాసీ , గిరిజన సంస్కృతిక కళా ప్రదర్శనతోపాటు ప్రముఖ బహుజన కళాకారులు గజ్జల అశోక్ , ఫక్రుద్దిన్ , కొమ్ము రమ బృదంచే ధూందాం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ సదస్సుకు కులమత , రాజకీయాలకు అతీతంగా బహుజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .

# రజక వన సమారాధన మహొత్సవాన్ని విజయవంతం చేయండి

**-రజక సంఘం నాయకులు బీరెల్లి వాసు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

డిసెంబర్ 1న ఆదివారం ఉదయం 11 గంటలకు ఖమ్మం పట్టణంలోని చెరుకూరి వారి మామిడి తోట లో ఖమ్మం జిల్లా రజకుల ఆత్మీయ సమ్మేళనం- రజక వనసమారాధన మహొత్సవ కార్యక్రమం ను మండలంలోని అన్ని గ్రామాల రజక బంధువులందరూ విజయవంతం చేయాలని రజకుల కార్తీక మాస వన సమారాధన మండల ఇంచార్జ్ బీరెల్లి వాసు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రజక వన సమారాధన మహొత్సవానికి ముఖ్య అతిథులుగా ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, రజక సంఘం జిల్లా నాయకులు గౌరవ అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వర్లు ,రజక సంఘం జిల్లా నాయకులు తంగేళ్లపల్లి శ్రీనివాస్, వన సమారాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు కణతాల నరసింహారావు, వన సమారాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంద్రాతి వెంకటేశ్వర్లు తదితర ముఖ్య రజక సంఘం నాయకులు పాల్గొనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నరజక కుటుంబాలు, వ్యాపార కుటుంబాలు ఉద్యోగ కుటుంబాలు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జమలాపురం టూరిజం పార్కు నిధులు మంజూరు కావడంపై హర్షం.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండలం పరిధిలోని జమలాపురం గ్రామంలో పర్యాటక టూరిజం పార్క్ ను ఏర్పాటు చేసేందుకు 80 లక్షలు రూపాయలు మంజూరు చేసినందుకు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం లో ఈ పార్క్ ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది తెలిపారు. పార్కు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజానీకం,మండల కాంగ్రెస్ కమిటీ తరుపున తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.